03-06-2025
మంగళవారం
మల్కాజిగిరి

jayabherinews

JAYABHERIDAILY.COM
ప్రభాత
# జయభేరి
తెలుగు దినపత్రిక
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
సంపుటి : 02 | సంచిక : 246 | పేజీలు : 8 | వెల : 4
ఎడిటర్ మోతె రఘు తిరుపతి రెడ్డి
JB జయభేరి




2 లో

# ప్రజల ఆకాంక్షలు తీర్చేపని చేపట్టాం

**4 కోట్ల తెలంగాణ ప్రజలకు అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. తెలంగాణను అభివృద్ధి పథంవైపు నడిపించడంలో ప్రజా ప్రభుత్వం తీసుకున్న చర్యలు అనుసరిస్తున్న ప్రణాళికలను వివరించారు. "దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి వందేళ్లు పూర్తయ్యే 2047 నాటికి తెలంగాణను అగ్రభాగాన నిలిపేందుకు ప్రయత్నం చేస్తున్నాం. ఆ దిశగానే తెలంగాణ రైజింగ్ 2047 భవిష్యత్తు ప్రణాళికను సిద్ధం చేస్తోంది. వచ్చే పదేళ్లలో 3 ట్రిలియన్ ఎకానమీగా మార్చే లక్ష్యంతో ముందుకు వెళుతున్నాం.**

**జయభేరి, హైదరాబాద్, జూన్ 2 :**

విద్యార్థులు, యువకులు, మహిళలు, మేధావులు, కవులు, కళాకారులు, సకల జనులు ఉద్యమించి ప్రత్యేక రాష్ట్ర ఆకాంక్షను నెరవేర్చుకున్న రోజు నేడు, నేడు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలకు సీఎం రేవంత్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. గత పదేళ్లలో గాడితప్పిన వ్యవస్థలను గాడిన పెట్టాల్సిన బాధ్యత తమపై ఉందన్నారు. ప్రజా ఆకాంక్షల్ని నెరవేర్చడానికి ప్రజా ప్రభుత్వం ముందుకు వెళ్తుందన్నారు. రాష్ట్ర ప్రజల కలను నిజం చేసిన సోనియా గాంధీకి కృతజ్ఞతలు తెలుపుతూ తెలంగాణ అమర వీరులకు ఘన నివాళులు అర్పించారు. పరేడ్ గ్రౌండ్స్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. 'రాష్ట్రం ఏర్పడి పదేళ్లు గడిచినా ప్రజల ఆకాంక్షలు నెరవేరలేదు. అందుకే ప్రజలు ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకున్నారు. డిసెంబర్ 7, 2023న మేం బాధ్యతలు స్వీకరించిన క్షణం నుంచి ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే చర్యలు చేపట్టాం. మేం బాధ్యతలు చేపట్టే నాటికి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ అస్తవ్యస్తమైంది. వ్యవస్థలన్నీ నిర్వీర్యమయ్యాయి.



2 లో

## పరేడ్ గ్రౌండ్ లో రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

- హాజరైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- ముఖ్య అతిథిగా హాజరైన జపాన్ లోని కితాక్యూషూ సిటీ మేయర్ కజుహిసా టకేచీ

**జయభేరి, హైదరాబాద్ :**

తెలంగాణ రాష్ట అవతరణ దినోత్సవ వేడుకల సందర్భంగా సాయుధ బలగాల గౌరవ వందనాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వీకరించారు. సోమవారం పరేడ్ గ్రౌండ్స్ లో జరిగిన కార్యక్రమానికి జపాన్ లోని కితా క్యూషూ సిటీ మేయర్ కజుహిసా టకేచీ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. సీఎం మాట్లాడుతూ నేడు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం.. విద్యార్థులుయువకులు, ఉద్యోగులుమహిళలు, మేధావులు, కవులుకళాకారులు, సకలజనులు ఉద్యమించి ప్రత్యేక రాష్ట్ర ఆకాంక్షను నెరవేర్చుకున్న రోజు... ఇది మనందరం గర్వించదగిన రోజు. ఈ సందర్భంగా నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలకు నా శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని అన్నారు. స్వేచ్ఛ,సామాజిక న్యాయం, సమాన అవకాశాల కోసం దశాబ్దాలుగా పోరాడి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నం.

# తిరిగి చలామణి లోకి రూ. 2000 నోట్లు

- ఆర్బీఐ కీలక ప్రకటన



2 లో

**జయభేరి, న్యూ ఢిల్లీ జూన్ 2 :**

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రూ. 2000 నోట్ల గురించి కీలక ప్రకటన చేసింది. వీటిని మే 19, 2023న ఉపసంహరించాలని నిర్ణయించినప్పటికీ, రెండేళ్ల తర్వాత కూడా ప్రస్తుతం రూ. 6,181 కోట్ల విలువైన నోట్లు ఇంకా ప్రజల వద్ద ఉన్నాయని ఆర్బీఐ డేటా సోమవారం తెలిపింది. ఈ నోట్లు ఇప్పటికీ చెల్లుబాటు అవుతాయని, అంటే వాటిని లావాదేవీల కోసం ఉపయోగించవచ్చని RBI స్పష్టం చేసింది.

# అమరుల ఆశయాల సాధించాలి



2 లో

**జయభేరి, హైదరాబాద్, జూన్ 2 :**

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి, మాజీ సీఎం కేసీఆర్ రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర సాధన కోసం ప్రాణాలు అర్పించిన అమరుల త్యాగాలను సీఎం రేవంత్ స్మరించుకున్నారు. అమరుల ఆశయ సాధన కోసం అందరం తెలంగాణ రాష్ట్ర పునర్నిర్మాణంలో పునర్ అంకితమవుదామని ఆయన పిలుపునిచ్చారు. 11 ఏళ్లు పూర్తి చేసుకుని 12వ వసంతంలోకి అడుగుపెడుతున్నాం. తెలంగాణ రైజింగ్ పేరుతో అన్ని రంగాల్లో రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలని తమ ప్రభుత్వం సంకల్పించుకుందన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం అమరుల ఆశయాలకు.. ప్రజల ఆకాంక్షలకు... పేదల సంక్షేమానికి, రైతుల సాగు స్వప్నాలకు, ఆడబిడ్డల ఆర్థిక స్వావలంబనకు, యువత బంగారు భవితకు... తెలంగాణ రైజింగ్ విజన్ కు పునరంకితమవుదాం అని పిలుపునిచ్చారు.

## తెలంగాణ ప్రజలకు రాష్ట్రపతి, ప్రధాని రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు



**జయభేరి, న్యూ ఢిల్లీ, జూన్ 2 :**

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం. తెలంగాణ ఏర్పడి నేటితో 11 యేళ్లు పూర్తి చేసుకొని 12వ యేట అడుగుపెట్టింది. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. అన్ని జిల్లాల్లోనూ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రజలకి పలువురు ప్రముఖులు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కేంద్ర మంత్రి అమిత్ షా తదితరులు తెలంగాణ ప్రజలకు రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. తెలంగాణ రాష్ట్రం ఆర్థికంగా, సాంకేతికంగా అభివృద్ధి సాధిస్తోందని రాష్ట్రపతి ముర్ము పేర్కొన్నారు. తెలంగాణ ప్రజలు పురోగతిలో మరింత ముందుకు సాగాలని కోరుకుంటున్నా అంటూ ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు.మరోవైపు దేశ పురోగతికి లెక్కలేనంత కృషి చేసేలా తెలంగాణ ప్రసిద్ధి చెందిందని ప్రధాని మోదీ వ్యాఖ్యానించారు. రాష్ట్ర అభివృద్ధికి ఎన్డీయే ప్రభుత్వం ఎన్నో చర్యలు చేపట్టినట్లు తెలిపారు. తెలంగాణ ప్రజల మెరుగైన జీవన సౌలభ్యానికి కేంద్రం కృషి చేస్తోందని ఈ సందర్భంగా ప్రధాని పేర్కొన్నారు. అదేవిధంగా కేంద్ర మంత్రి అమిత్ షా సహా పలువురు నేతలు తెలంగాణ ప్రజలకు రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు.

# తెలంగాణను ప్రేమించడంలో ఎప్పుడూ ముందున్నాం

- మూడేండ్లలో కేసీఆర్ మళ్లీ తెలంగాణ ముఖ్యమంత్రి అవుతారు
- మిమ్మల్ని చూసి తెలంగాణ గడ్డ గర్విస్తున్నది
- ఖండాలను దాటి తెలంగాణ నైపుణ్యాన్ని చాటిన మీ అందరికీ వందనం
- పుట్టిన గడ్డకు వేలాది మైళ్ల దూరంలో ఉన్నా బతుకమ్మను మరచిపోలేదు
- బతుకును ఇచ్చిన తెలంగాణను మీరు మరచిపోలేదు
- అమెరికాలోని డాలస్ లో రాష్ట్ర ఆవిర్భావ సంబురాలలలో కేటీఅర్



**జయభేరి, డాలస్, జూన్ 2 :**

నాలుగు కోట్ల మంది కోసం మహాత్ముని స్ఫూర్తిగా తెలంగాణ కలగన్న కేసీఆర్.. ఒకే ఒక్కడిగా బయల్దేరారని, ఎన్నో అవమానాలను అధిగమించి తెలంగాణను సాధించారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఎంతో మంది ప్రాణత్యాగాలు చేస్తే.. దశాబ్దాలుగా కొట్లాడితే తెలంగాణ వచ్చిందని చెప్పారు. పోరాడి సాధించిన యోధుడు ముఖ్యమంత్రిగా ఉండటంతో అదే కసి.. స్ఫూర్తితో పనిచేశామన్నారు. 2023లో ఓడిపోయినా తెలంగాణను ప్రేమించడంలో ఎప్పుడూ ముందున్నామని చెప్పారు. మూడేండ్లలో కేసీఆర్ మళ్లీ తెలంగాణ ముఖ్యమంత్రి అవుతారని వెల్లడించారు. అమెరికాలోని డాలస్ నగరంలోని డాక్టర్ పెప్పర్ ఎరీనాలో రాష్ట్ర ఆవిర్భావ సంబురాలు, బీఆర్ఎస్ రజతోత్సవాలు ఘనంగా నిర్వహించారు. తెలంగాణ ఎన్నారైలు

...మిగతాది 2 లో

# ఒంటరిగానే ఎన్నికల్లో పోటీ



2 లో

**జయభేరి, హైదరాబాద్, జూన్ 2 :**

బిఆర్ఎస్ పార్టీ బీజేపీతో పొత్తు పెట్టుకుందేని, కాషాయం పార్టీలో విలీనం అవుతుందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత చేసిన వ్యాఖ్యలపై మరోసారి క్లారిటీ వచ్చింది. బీఆర్ఎస్ ఏ పార్టీతో పొత్తు పెట్టుకోదని, రాబోయే ఎన్నికల్లో ఒంటరిగానే బిఆర్ఎస్ పోటీ చేస్తుందిని తెలంగాణ మాజీ మంత్రి హరీశ్ రావు అన్నారు. ఎన్నికలు జరిగితే 100 సీట్లతో బిఆర్ఎస్ అధికారంలోకి వస్తుందని దీమా వ్యక్తం చేశారు.21 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు మహిళలకు ఇచ్చినట్లు ఆధారాలు చూపిస్తే రాజీనామా చేస్తా అని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి హరీష్ రావు సవాల్ విసిరారు. సుప్రీంకోర్టుకు వెళ్లి అయిన ఏపీకి సంబంధించిన బనకచర్ల ప్రాజెక్ట్ ను అడ్డుకుంటాం. తెలంగాణ బిజెపి ఎంపీలకు రాష్ట్ర ప్రయోజనాలపై చిత్తశుద్ధి ఉంటే వెంటనే గోదావరి బనకచర్ల ప్రాజెక్ట్ ను అడ్డుకోవాలి. బిఆర్ఎస్ కార్యకర్తలను వేధిస్తే రెడ్ బుక్ లో పేర్లు రాసుకుంటాము. ఇప్పుడు చెలరేగిపోతున్న పోలిస్, ఇతర అధికారులను హెచ్చరిస్తున్నాం. వచ్చే ఎన్నికల్లో రాబోయేది మా ప్రభుత్వమే అన్నారు.

# ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

**జయభేరి, మేడిపల్లి :**

పీర్జాదిగూడ నగరపాలక సంస్థ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ శుభ సందర్భంగా పీర్జాదిగూడ మున్సిపల్ కమిషనర్ త్రిలేశ్వర్ రావు సమక్షంలో ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను లబ్ధిదారులకు మాజీ మేయర్ అమర్ సింగ్, మాజీ డిప్యూటీ మేయర్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ కార్పొరేటర్లు, మాజీ కోఆప్షన్ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు హాజరై అందజేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా గృహాలు పొందిన లబ్ధిదారుల ఆనందానికి అవధుల్లేవు.వారి కళ్ళలో కనిపించిన ఆనందం, కృతజ్ఞత అందరి హృదయాలను హత్తుకుంది. ఈ పథకం ద్వారా ఎంతో మంది నిరాశ్రయులకు స్వంతింటి కల నెరవేరింది. ఇళ్ళు పొందిన లబ్ధిదారులు ప్రభుత్వానికి, మాజీ మేయర్ అమర్ సింగ్ కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మాజీ మేయర్ అమర్ సింగ్ ప్రసంగిస్తూ, ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఎంతో మంది తమ ప్రాణాలను అర్పించారని, వారి త్యాగాలను మరువలేమని అన్నారు. అమరుల ఆశయాలను సాధించడమే వారికి నిజమైన నివాళి



అని అన్నారు. తెలంగాణ రాష్ట్ర పునర్నిర్మాణంలో అందరూ పునరంకితభావంతో పాల్గొనాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర అభివృద్ధికి అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని కోరారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా నిరాశ్రయులకు ఆశ్రయం కల్పించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. రాష్ట్ర అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీర్జాదిగూడ నగరపాలక సంస్థ కమిషనర్ త్రిలేశ్వర్ రావు, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ డిప్యూటీ మేయర్, మాజీ కార్పొరేటర్లు, మాజీ కోఆప్షన్ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు, పలువురు ప్రముఖులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# విద్యాశాఖ అధికారులు అంటే అంత చులకన భావమా..!?

- ఎంఈఓ, డీఈవో విద్యాశాఖ అధికారులను పరుష పరిజాలంతో దూషిస్తారా !?
- రంగారెడ్డి జిల్లాలోని బడంగ్ పేటలో గల ప్రైవేటు ప్రాథమిక పాఠశాలపై విరుచుకుపడుతున్న రాజకీయ దుష్టశక్తులు, విద్యార్థి సంఘాల ముసుగుతో నిలువు దోపిడీ యత్నం !?
- వైన్స్ కబ్జా షెడ్ బంద్ చేపించిన సైనిక అధికారిపై కక్ష సాధింపు చర్యకు దిగుతున్న ఆ రాజకీయ పార్టీ నేత ఎవరు..!?

**జయభేరి, బడంగ్ పేట :**

బడంగ్ పేట పరిధిలో ప్రైవేటు ప్రాథమిక పాఠశాల పై గత కొంతకాలంగా వివిధ సంఘాల నేతల నాయకులం అంటూ రాజకీయ నాయకులకు వత్తాసు పలుకుతూ వస్తున్న నేతలు ప్రాథమిక పాఠశాలపై తమ ప్రతాపాన్ని చూపిస్తున్నారు. అదేపనిగా వివిధ పత్రికలో తమకు ఇష్టం రీతిగా కథనాలు రాసుకుంటూ, ఎంఈఓ డిఈఓ లకు పదే పదే ఫోన్ చేస్తూ విసిగించడమే పనిగా పెట్టుకున్నారు. సదరు ప్రాథమిక పాఠశాల కు వంద మీటర్ల దూరంలో మద్యం దుకాణం ఉంది. ఆ మద్యం దుకాణానికి, ఈ పాఠశాలకి ఎలాంటి సంబంధం లేకుండా ఉంది. వాస్తవానికి మద్యం దుకాణదారుడు అక్రమ షెడ్ నిర్మించితే మాట్లాడని సదరు ఈ సంఘాల నేతలు, విద్యార్థి సంఘాల నాయకులు వారి తలకాయలు ఎక్కడ పెట్టుకుంటారు..!? ఈ ప్రాథమిక పాఠశాల ఏర్పాటు అయిన తర్వాత అక్రమ షెడ్డు ముందర ఇష్టమొచ్చినట్టుగా వాహనాల పార్కింగ్ ను తట్టుకోలేని కాలనీవాసులు గత కొంతకాలంగా ఇబ్బంది పడుతున్నారు. పాఠశాల ఏర్పాటైన తర్వాత పాఠశాల సిబ్బంది, యాజమాన్యం కలిసి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి చట్టపరంగా అక్రమ షెడ్ అక్రమ పార్కింగ్ స్థలాన్ని పూర్తిగా సీజ్ చేశారు... ఇవేవీ పట్టించుకోని సదరు విద్యార్థి ముసుగులో దందా



Mrs.Lavanya Sundaram

చేస్తున్నవారు రాజకీయ ముసుగులో వ్యాపారంగా మారుస్తున్న వారు కేవలం మద్యం దుకాణం పక్కనే పాఠశాలను ఎందుకు పెట్టారు అంటూ, ఈ ప్రైవేటు ప్రాథమిక పాఠశాల పై పంజా విసురుతున్నారు.. అంతేకాకుండా పదేపదే విద్యాశాఖ అధికారులను విసిగించడం, పదుల సార్లు వారికి కాల్ చేసి మాట్లాడుతుండడం, వారి అవివేకానికి వదిలేయాలి. వాస్తవానికి చట్ట ప్రకారంగా అన్ని పర్మిషన్లు తీసుకుని ఏర్పాటు చేసిన సదరు ప్రాథమిక పాఠశాల, ప్రభుత్వ విధి విధానాల లతో ఏర్పాటయింది. నాణ్యమైన ప్రమాణాలతో, చిన్నారులకు నాణ్యమైన విద్యను బోధించేందుకు సిద్ధపడింది. ఇది మాజీ సైనికుడి భార్య నడిపిస్తున్న పాఠశాల. మాజీ సైనిక అధికారి భార్యకు ఇచ్చే బహుమానం ఇదేనా..!? బడంగ్ పేట పరిధిలో ఓ ప్రైవేటు ప్రాథమిక పాఠశాలను ఏర్పాటు చేసుకున్నారు సైనిక అధికారి భార్య... చిన్నతనంలోనే పిల్లలకు క్రమశిక్షణ నేర్పాలని, మంచి విద్యాబుద్ధులతోపాటు, నాణ్యమైన విద్యను అందివ్వాలి అనే సదుద్దేశంతో అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో ఏర్పాటు చేసుకున్నారు. ఇదే అదనుగా తీసుకున్న కొంతమంది విద్యార్థి సంఘాల పేరుతో కొన్ని రాజకీయ శక్తులు, మద్యం దుకాణం పక్కనే ఉన్నాయంటూ ప్రతిరోజు ఏదో ఒక పేపర్లో చిన్న కంటెంట్ రాస్తూ, తమ ఫోటోలు వేయించుకొని, సతాయించడం పాటు, మండల జిల్లా విద్యాశాఖ అధికారులకు, సైనిక అధికారి భార్యకు విసుగు తెచ్చే విధంగా వారి ప్రవర్తన కొనసాగుతూ వస్తుంది. ఈ నేపథ్యంలో ప్రైవేటు పాఠశాల యాజమాన్యం బడంగ్పేట్ పోలీస్ స్టేషన్ లో గతంలో కొంతమంది విద్యార్థి సంఘాలపై కేసు నమోదు చేయబడింది. ఇక ఇప్పుడు రాజకీయ శక్తులు కొన్ని ఏకమై విద్యాశాఖ అధికారులను ఎందుకు విసిగించడం !? మండల విద్యాశాఖ అధికారిగా జిల్లా విద్యాశాఖ అధికారిగా వాళ్లు ఎంత కష్టపడి ఎన్ని పరీక్షలు రాసి ఈ ఉద్యోగం సాధించారో ఈ రాజకీయ శక్తులకు తెలుసా...!? ప్రభుత్వ విద్యాశాఖ అధికారులు అంటే అంత అలుసా!? వారితో సభ్యత సంస్కారం లేకుండా మాట్లాడడం వీరి సంస్కారమా!? బెదిరింపులకు, దాడులకు దిగుతు ఇష్టం వచ్చిన పదజాలాన్ని వాడుతు విద్యాశాఖ అధికారులను బండ బూతులు తిట్టే అధికారం వీరికి ఎవరిచ్చారు!? వీటికి సంబంధించిన ఆధారాలన్నీ ఇప్పుడు ఉన్నతాధికారులతో పాటు పాఠశాల యాజమాన్యం సేకరించింది.. మాజీ సైనిక అధికారి భార్య పెట్టుకున్న ఈ పాఠశాలపై ఎందుకు రాజకీయ కక్షలు? సంఘాల మూకుమ్మడి దాడులు? విద్యార్థి సంఘాలు రాజకీయ శక్తులకు వేరే పని లేదా!? వాస్తవానికి అక్కడ ఉన్న మద్యం దుకాణం దారుడు అక్రమ షెడ్యూల్ నిర్మించారు దీనిపై స్పందించరే..!? వారి కళ్ళు కాకులు ఎత్తుకుపోయాయ!? నోరు మూత పడిపోయిందా!? కొంతకాలంగా మద్యం దుకాణదారుడు అక్రమ స్థలంలో షెడ్ ఏర్పాటు చేసి కాలనీవాసులకు ఇబ్బంది కలిగిస్తుంటే ఈ రాజకీయ శక్తులు స్పందించకుండా ఏం చేశాయి!? తమ తల్లిదండ్రులు తమ పిల్లలపై చూపని ప్రేమను పాఠశాలకు వచ్చే పిల్లలపై చూపించడం నమ్మదగిందా!? వాస్తవానికి ఎన్నో జీవితాలను చెడగొట్టి కుటుంబాన్ని కుటుంబ వ్యవస్థను చిన్నాభిన్నం చేస్తున్న మద్యం దుకాణం పై కన్నెత్తి చూడని సదరు ఈ ప్రైవేటు సంఘాలు, రాజకీయ శక్తులు ఆ కబ్జా షెడ్డుపై ఎందుకు కంప్లైంట్ చేయలేదు!? అంటే అక్కడ నుంచి తమకు రావలసిన సొమ్మును పుచ్చుకున్నార అనే అర్థం కదా!? వాస్తవానికి ఈ ప్రైవేటు ప్రాథమిక పాఠశాలకు, మద్యం దుకాణానికి సంబంధం ఏంటి!? బడంగ్ పేటలో ఉన్న ప్రైవేటు ప్రాథమిక పాఠశాల ముఖద్వారం ప్రకృతి వాతావరణంతో అహ్లాదకరమైన ప్రదేశంలో ఉంటుంది. దీనికి వంద మీటర్ల పైన దూరంలో మద్యం దుకాణం ఉంది. ఈ మద్యం దుకాణదారుడు వెనుక భాగంలో వెయ్యి గజాల అక్రమ స్థలాన్ని ఆక్రమించుకొని షెడ్డు నిర్మించి రోడ్డుపై వెళ్తున్న కాలనీవాసులకు ఇబ్బందికరమైన పరిస్థితులను ఏర్పాటు చేశారు. దీనిపై మాజీ సైనిక అధికారి, కాలనీవాసులు కలిసి ప్రజా ప్రయోజనాల దృశ్య వెయ్యి గజాల స్థలంలో కబ్జా చేసిన ఆ షెడ్డు రహదారి మార్గాన్ని చట్టపరంగా సీజ్ చేశారు. ఇక ఇక్కడి నుంచి అసలు సమస్య మొదలైంది. కొంతమంది రాజకీయ శక్తులు మూకుమ్మడి దాడి చేసి ఈ పాఠశాల, వైన్స్ కు దగ్గరగా ఉందని పిల్లల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతుందని కథలు అల్లి సదరు సైనిక అధికారిపై కక్ష సాధింపు చర్యకు దిగుతున్నారు. అంతేకాకుండా జిల్లా మండల స్థాయి విద్యాశాఖ అధికారులను పరుష పదజాలంతో మాట్లాడుతూ వారిని దూషించడం దీనిపై పోలీసు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసే విధంగా అన్ని ఆధారాలతో అటు విద్యాశాఖ అధికారులు, ఇటు పాఠశాల యాజమాన్యం సంసిద్ధత అవుతుంది. త్వరలో కాలనీవాసుల వాంగ్మూలంతో అన్ని ఆధారాలతో కమిషనర్ ఆఫ్ పోలీస్ కి ఫిర్యాదు చేసే యోచనలో ఉన్నట్లు స్థానికులు బాహటంగానే చెబుతున్నారు. మరికొద్ది రోజుల్లోనే ఇంకా అసలు వాస్తవాలు బయటపడతాయని కాలనీవాసులు మరికొన్ని విషయాలు మీడియాతో పంచుకున్నారు.




# సిక్కింలో దారుణం..

## విరిగిపడిన కొండచరియలు

- ముగ్గురు సైనికులు మృతి.. ఆరుగురు మిస్సింగ్

**జయభేరి, సిక్కిం, జూన్ 2 :**

ప్రకృతి ప్రకోపానికి సిక్కింలో దారుణం చోటు చేసుకుంది. మాగాన్ జిల్లాలోని లాచన్ నగరంలో ఆదివారం సాయంత్రం 7 గంటల సమయంలో కొండచరియలు విరిగి ఆర్మీ కాంప్‌పై పడ్డాయి. ఈ దుర్ఘటనలో ముగ్గుర సైనికులు మృతి చెందగా.. మరో ఆరుగురు ఆచూకీ దొరకడం లేదు. మృతి చెందిన వ్యక్తులు హవల్దార్ లఖ్వీందర్ సింగ్, లాన్స్ నాయక్ మునీష్ ఠాకూర్, పోర్టర్ అభిషేక్ లఖడాగా గుర్తించారు. మృతదేహాలను వెలికి తీసి పోస్ట్‌మార్టంకి తరలించారు. గల్లంతైన ఆరో ఆరుగురి కోసం ముమ్మరంగా గాలిస్తున్నారు. ఈ దుర్ఘటనలో మృతి చెందిన ముగ్గురు సైనికులకు భారత ఆర్మీ సంతాపం తెలియజేసింది.

# తెలంగాణ అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు

**జయభేరి, భూపాలపల్లి జిల్లా :**

తెలంగాణా రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా భూపాలపల్లి నియోజకవర్గ మాజీ శాసన సభాసభ్యులు గండ్ర వెంకట రమణా రెడ్డి ఆదేశానుసారం, భూపాలపల్లి BRS అర్బన్ పార్టీ అధ్యక్షులు కటకం జనార్దన్ ఆధ్వర్యంలో జిల్లా BRS పార్టీ కార్యాలయంలో జాతీయ జెండాని మాజీ MPP, BRS పార్టీ జిల్లా సీనియర్ నాయకులు కల్లెపు రఘుపతి రావు ఆవిష్కరించి, తెలంగాణ గీతాన్ని ఆలపించి, రాష్ట్ర ప్రజలకు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కటకం జనార్దన్, రఘుపతి రావు మాట్లాడుతూ.. సమైఖ్య ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో తెలంగాణ కి జరుగుతున్న అన్యాయం, వివక్షకి వ్యతిరేకంగా మన నీళ్లు, మన నిధులు, మన నియామకాలు మనకేదక్కాలి అనే నినాదంతో కేసీఆర్ తెలంగాణ రాష్ట్ర సమితి అనే పార్టీ ని స్థాపించి తెలంగాణా రాష్ట్ర సాధన



కోసం కేసీఆర్ చచ్చుడో, తెలంగాణ వచ్చుడో అనే సంకల్పంతో 9 రోజులు ఆమరణ నిరాహార దీక్ష చేసి, తెలంగాణలోని అన్ని వర్గాల ప్రజలను కలుపుకొని ఢిల్లీ పాలకుల మెడలు వంచి 2014 లో తెలంగాణ రాష్ట్రం సాధించిన తెలంగాణ బాపు కేసీఆర్ అని అన్నారు. తెలంగాణ రాష్ట్రానికి తొలి ముఖ్యమంత్రి అయ్యి దేశంలోనే ఏ రాష్ట్రంలో లేని విధంగా అభివృద్ధిలో, సంక్షేమలో తెలంగాణ రాష్ట్రాన్ని ముందు వరుస లో నిలిపిన ఘనత కేసీఆర్ ది అని చెప్పడానికి గర్విస్తున్నమన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ ఛైర్పర్సన్, PACS ఛైర్మన్, మాజీ కౌన్సిలర్స్, జిల్లా, అర్బన్ పార్టీ నాయకులు, వార్డ్ అధ్యక్షులు, యువజన, మహిళా, మైనారిటీ నాయకులు పాల్గొన్నారు.



# ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

**జయభేరి, బెల్లంపల్లి :**

తెలంగాణ ఆవిర్భవ దినోత్సవం సందర్భంగా బెల్లంపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం, మున్సిపల్ కార్యాలయం, కాంగ్రెస్ పార్టీ కార్యాలయలలో జెండా ఆవిష్కరించి రాష్ట్ర ప్రజలందరికీ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి. అనంతరం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసిన ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ముచ్చర్ల మల్లయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్, సూరిబాబు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వందరోజుల ప్రణాళిక కార్యక్రమం ప్రారంభోత్సవ ర్యాలీ



**జయభేరి, బెల్లంపల్లి :**

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మునిసిపల్ కమిషనర్ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జూన్ 2 తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సోమవారం వందరోజుల ప్రణాళిక కార్యక్రమం ప్రారంభోత్సవ ర్యాలీ నిర్వహించారు. బెల్లంపల్లి మున్సిపల్ కార్యాలయం నుంచి పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీ కొనసాగింది. జూన్ 2 నుంచి సెప్టెంబర్ 10 వరకు రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న వందరోజుల ప్రణాళికలో పాలుపంచుకుంటామని, ఒక మార్పు అభివృద్ధికి మలుపు అనే నినాదంతో పట్టణంలో ఎంచుకున్న పారిశుధ్యం, మౌలిక సదుపాయాల కల్పన, ఆర్థిక వృద్ధి వన మహోత్సవంతో పాటు మెప్మా చేపట్టే కార్యక్రమాల్లో భాగస్వామ్యం అవుతామని మున్సిపల్, మెప్మా సిబ్బంది,తో కలిసి కమిషనర్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది మెప్మా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల



**జయభేరి, బెల్లంపల్లి :**

తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా బెల్లంపల్లి పట్టణంలోని పాత బస్టాండ్ ఏరియాలో తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలవేసి టీబీజీకెఎస్ కార్యాలయ ఆవరణలో జెండా ఆవిష్కరణ చేసిన మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 2001లో నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల కోసం కెసిఆర్ స్వరాష్ట్ర సాధన కలగన్నాడని. మహనీయుల స్ఫూర్తితో సకలజనులను ఏకం చేసి ఉద్యమాన్ని నడిపించాడని అసాధ్యం అనుకున్న తెలంగాణ రాష్ట్ర సాధనను ఢిల్లీ మెడల్ వంచి 4 కోట్ల తెలంగాణ ప్రజల కలను కెసిఆర్ సకారం చేశారని ఆయన అన్నారు, ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల సుదర్శన్, టౌన్ ప్రెసిడెంట్ సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి రేవెల్లి విజయ్, టౌన్ యూత్ ప్రెసిడెంట్ సబ్బని అరుణ్, నాయకులు అనుముల సత్యనారాయణ, దాసరి శ్రీనివాస్, దుగుట శ్రీనివాస్, కుమారస్వామి, వీరస్వామి, నాయకులు సుందర్ రావు, కాంపల్లి రాజన్న, మద్దెల గోపి, ఆసాది మధు, గోగర్ల సత్యనారాయణ, మచ్చ రాజేష్, గద్దల ధర్మేందర్, దాసరి సతీష్, పైడిమల్ల చంద్రశేఖర్, రంగం మహేష్, సంబోధి సురేష్, తాళ్లపల్లి మల్లయ్య, గుమ్మడి కృష్ణంరాజు, తుంగపెల్లి వెంకటేష్, రాజ లింగు దాగం చరణ్, బండారి ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

- తెలంగాణ అమరవీరులకు నివాళులు
- GHMC డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కొప్పుల నర్సింహ్మ రెడ్డి



**జయభేరి, ఎల్బీనగర్ :**

మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని రంగారెడ్డి అర్బన్ జిల్లా బిజెపి కార్యాలయంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో భాగంగా జిల్లా అధ్యక్షులు వనిపల్లి శ్రీనివాస్ రెడ్డి జాతీయ జెండాను ఎగురవేసి తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం అమరులైన అమరవీరులకు, ఆనాడు పార్లమెంట్లో ప్రత్యేక రాష్ట్రం కోసం గలమెత్తిన సుష్మస్వరాజ్ కి నివాళులు అర్పించడం జరిగిందని జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ మలిదశ ఉద్యమంలో ప్రత్యేక రాష్ట్రం కోసం ఎంతోమంది ఆత్మబలిదానాల పునాదుల మీద ఏర్పడినటువంటి తెలంగాణ రాష్ట్రంలో ప్రజల ఆకాంక్షలు నెరవేరలేదని, ఎవరు కూడా సంతృప్తిగా లేరని అన్నారు. మిగులు బడ్జెట్ ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని గత ప్రభుత్వ బిఆర్ఎస్ పార్టీ కుటుంబమైన ఒకే వర్గానికి నీళ్లు, నిధులు, కొలువులు, పదవులు చెంది అక్రమంగా సంపాదించిన సొమ్మును సక్రమంగా పంచకుండా రోడ్డుమీద పడిన పంచాయతీ మనందరం చూస్తున్నామని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ మేమే తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఇచ్చామని చెప్పుకుంటున్నారని మీ మెడలు వంచింది భారతీయ జనతా పార్టీ అని పార్లమెంట్లో సుష్మ స్వరాజ్ గారు కీలకపాత్ర పోషించి తెలంగాణ బిడ్డల పోరాటం, ఉద్యమం, ఆత్మబలిదానాల విషయాల మీద ప్రస్తావించి గలమెత్తిన నాయకురాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ నాయికోటి పవన్ కుమార్, బిజెపి నాయకులు, కార్యకర్తలు, మహిళా మోర్చా నాయకులు, బిజెపి అనుబంధ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభాత జయభేరి

# కేసీఆర్ పదేండ్లలో యాభై ఏండ్ల అభివృద్ధి చేసి చూపిస్తే..
# కాంగ్రెస్ రాష్ట్రాన్ని ఐదేండ్లు వెనక్కి..

- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**జయభేరి, ఉప్పల్ :**

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా ఉప్పల్ డివిజన్ పరిధిలోని కమాన్ వద్ద అలాగే చిలుక నగర్ డివిజన్ పరిధిలోని పిస్తా హౌస్ వద్ద జాతీయ జెండా తో పాటు BRS పార్టీ జెండాను ఆవిష్కరించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి. అలాగే ఉప్పల్ మున్సిపల్ కార్యాలయంలో DC ఆంజనేయులు అధ్యక్షతన జరిగిన జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ.. కేసీఆర్ పదేండ్లలో యాభై ఏండ్ల అభివృద్ధి చేసి చూపిస్తే కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని ఐదేండ్లు వెనక్కి తీసుకుపోయింది. రైతులు శ్రమించి పండించిన ధాన్యాన్ని సకాలంలో కొనుగోలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వాళ్ళ కాంగ్రెస్ పాలనలో రైతులకు మిగిలింది కన్నీళ్లే. 420 హామీలు, ఆరు గ్యారెంటీల పేరుతో అరచేతిలో వైకుంఠం చూపించి ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసింది. అన్ని రంగాల్లోనూ కాంగ్రెస్ వైఫల్యం చెందింది. ఎన్నికల ముందు ఒకమాట, ఎన్నికల తరువాత ఒకమాట ఇచ్చిన ఆరు గ్యారంటీలు అమలు చేయమని అడిగితె ముఖ్యమంత్రి ఏ ఊరికిపోతే ఆ ఊరి దేవుడిపై ఒట్టు చే



స్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో చెప్పారు కానీ ఏమి చేయలేక పోయారు. పదేండ్ల మోడీ పాలనలో దేశంకు, తెలంగాణ రాష్టానికి చేసింది ఏమి లేదు తెలంగాణ నేలపై విషం చిమ్మడం, తెలంగాణకు సాగు నీటి ప్రాజెక్టు జాతీయ హోదా ఇవ్వలేదు. ఒక నవోదయ, ఒక మెడికల్ కాలేజ్ ఇవ్వలేదు. నిత్యావసర ధరలు, పెట్రోల్, డీసెల్ ధరలు పెంచుతూ, ప్రభుత్వ సంస్థలను ప్రవేటీకరణ చేస్తూ ప్రజల నడ్డి విరుస్తున్నారు. ఎప్పటికైనా ప్రజల పక్షాన నిలబడేది బీఆర్ఎస్ పార్టీయే. ఎప్పటికైనా తెలంగాణ ప్రయోజనాలు కాపాడేది బీఆర్ఎస్ పార్టీయే తెలంగాణ రాష్టానికి బీఆర్ఎస్ పార్టీయే శ్రీరామ రక్ష అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో BRS పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## జెండా ఆవిష్కరించిన హరీశ్ రావు

తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణ భవన్లో వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు హరీశ్రావు, సబితా ఇంద్రారెడ్డి, శాసనమండలి ప్రతిపక్ష నేత మధుసూదనాచారి , ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ,సహచర ఎమ్మెల్యే లు పాల్గొన్నారు. అనంతరం జాతీయ జెండాతో పాటు బీఆర్ఎస్ జెండాను ఆవిష్కరించారు. ఎన్నో ఉద్య మాలతో స్వరాష్ట్రాన్ని సాధించుకున్నామని హరీశ్రావు అన్నారు.



## అందరికీ అందుబాటులో 24/7 అమ్మ ఫార్మసీ

- కేశం పేట్ లో అమ్మ ఫార్మసీ 6 బ్రాంచ్ ప్రారంభం
- ముఖ్యఅతిథిగా హాజరైన మాజీ జడ్పీటీసీ తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి, కాంగ్రెస్ నేతలు శ్రీధర్ రెడ్డి, మండల నాయకులు అమ్మ ఫార్మసీ ఫౌండర్ తుప్పరి కుమార్

**జయభేరి, రంగారెడ్డి జిల్లా :**

రంగారెడ్డి జిల్లా కేశంపేట్ మండలలో వైఎస్ఆర్ చౌరస్తాలో అమ్మ ఫార్మసీ బ్రాంచ్ 6 వైభవంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన మాజీ జెడ్పిటిసి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు శ్రీధర్ రెడ్డి, మండల నాయకులు గోపని భీమయ్య, కాంగ్రెస్ నాయకులు అమ్మ ఫార్మసీను ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి మాట్లాడుతూ.. గ్రామీణ ప్రదేశాల్లో మెడికల్ షాపుల ఏర్పాటు ఎంతో అవసరం. అత్యవసర సమయాల్లో 24/7 ప్రజలు సమీపంలోనే వైద్య సేవలు పొందగలగడం ఎంతో ఉపశమనంగా ఉంటుందని పేర్కొన్నారు. అదే విధంగా వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందించాలనే ఆకాంక్షతో అమ్మ ఫార్మసీ యజమాన్యం ముందుకు వచ్చారు. ఇకపై పరిశర గ్రామస్థులు సుదీర్ఘంగా పట్టణాలకు వెళ్లకుండా, అవసరమైన అన్ని రకాల ఔషధాలు, ప్రాథమిక వైద్య సామగ్రి ఇక్కడే లభించనుందని వివరించారు. అమ్మ ఫార్మసీ యజమాని ప్రోపరేటర్ MD జాఫర్ మరియు ఫౌండర్ తుప్పరి కుమార్ ను అభినందించిన అతిధులు, గ్రామీణ ప్రాంత అభివృద్ధిలో ఇటువంటి పథకాలు విశేషంగా తోడ్పడతాయని అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా వివిధ పార్టీల నేతలు, గ్రామస్థులు భారీగా హాజరయ్యారు. కాంగ్రెస్ మండల నాయకులు, పార్టీ కార్యకర్తలు తదితరులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

## సామాజిక తెలంగాణ కోసం ఉద్యమించాలి




**జయభేరి, ఉప్పల్ :**

తెలంగాణ రాష్ట్ర, 11వా అవతరణ దినోత్సవం సందర్భంగా న్యూ నాగోల్ లోని సిపిఐ అనుబంధ ప్రజా సంఘాల కార్యాలయం డాంగే భవన్లో దండు నిరంజన్ అధ్యక్షతన జరిగింది, ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైనబొడ్డుపల్లి కృష్ణ,(సిపిఐ రాష్ట్ర సబ్ కమిటీ మెంబర్) జాతీయ పతాకాన్ని ఎగుర వేశారు, ఈ సందర్భంగా తెలంగాణ అమరవీరులకు రెండు నిమిషాలు మౌనం పాటించి జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ కోసం అమరవీరులైన కుటుంబాలకు నేటికీ న్యాయం జరగలేదని సకల జనులు ఉద్యమిస్తే వచ్చిన తెలంగాణ రాష్ట్రంలో నేటికీ సకల జనులకు న్యాయం జరగటం లేదని అన్నారు. సంబాన్న వర్గాలు అనేక ఆశలు పెట్టుకుని జీవిస్తున్న వారి ఆశలు అడియాసలే చేస్తున్న పాలకవర్గాలను నిలదీయడానికి మరో సామాజిక తెలంగాణ కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ యొక్క కార్యక్రమంలో ఉడుతల మల్లేష్, ఆర్.యాదగిరి, సంగు సైదారావు, ఎండి పాషా మియా, జి అంజి తదితరులు పాల్గొన్నారు.

## నల్లమల డిక్లరేషన్ను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

- నాగార్ కర్నూల్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేందర్



**జయభేరి, అచ్చంపేట, జూన్ 2 :**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా ప్రకటించిన నల్లమల డిక్లరేషన్ను ప్రజల్లోకి తీసుకెళ్లాలని నాగార్ కర్నూల్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గంగాపురం రాజేందర్ పిలుపునిచ్చారు. సోమవారం ఆయన అచ్చంపేట నియోజకవర్గంలోని పలు మండలాల్లో పర్యటించి కాంగ్రెస్ కార్యకర్తలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వ పథకాల్లో భాగంగా ఈ డిక్లరేషన్ ను కాంగ్రెస్ కార్యకర్తలు మరింత ప్రచారం కల్పించాలని సూచించారు. రాష్ట్రంలోని 2 లక్షల 30 వేల 735 మంది షెడ్యుల్డ్ ట్రైబ్స్కు 6.69 లక్షల ఎకరాల భూములను ఆర్ఓఎఫ్ఆర్ చట్టం 2006 కింద గిరిజనుల అభివృద్ధికి ఈ నల్లమల్ల డిక్లరేషన్ ఉపయోగపడనుందని ఆయన వివరించారు. పోడు భూముల సమస్యలను పరిష్కరిస్తూ వారు సాగు చేసుకుంటున్న స్థానంలోనే ఇందిరా సౌర గిరి జల వికాసం కింద వంద శాతం సబ్సిడిపై గిరిజన రైతులకు ఈ పథకం కింద భూముల రెగ్యులరైజేషన్ సోలార్ పంప్ సెట్లు, బోరు బావుల తవ్వకం, డ్రిప్ ఇరిగేషన్, స్ప్రింక్లర్లను అందించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ పథకం ద్వారా గిరిజనులకు ఇందిరమ్మ హౌసింగ్ స్కీం ద్వారా ఈ పథకంలో లబ్ది పొందే రైతులకు ఇళ్లను కేటాయించున్నామన్నారు. అదే విధంగా వారికి ఆర్థిక చేయూత అందించే విధంగా ఒక లక్ష ఎస్టిల నిరుద్యోగ యువతకు సబ్సిడిపై వెయ్యి కోట్ల రూపాయలను స్వయం ఉపాధి కోసం రాజీవ్ యువ వికాసం పథకం కింద వినియోగించనున్నట్లు పేర్కొన్నారు.

## ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

- పిట్టల నరేష్ ముదిరాజ్

**జయభేరి, ఉప్పల్ :**



చిల్కానగర్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తెలంగాణ ఉద్యమకారుడు పిట్టల నరేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో చిల్కానగర్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన జాతీయ జెండా, బిఆర్ఎస్ పార్టీ జెండాలను స్థానిక నాయకులతో కలసి పిట్టల నరేష్ ముదిరాజ్ జాతీయ జండాను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. చిల్కానగర్ డివిజన్ ప్రజలకు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ నాడు ఒక్కడే కేసీఆర్ మన నీళ్లు నిధులు నియామకాలు మనగ్గావాలని ఎన్నో పదవులను త్యాగం చేసి ఉద్యమ బాట పట్టి సకలజనులని ఏకం కేసీఆర్ చచ్చుడో.. తెలంగాణ ఒచ్చుడో అని నిరాహార దీక్ష చేపట్టి ఢిల్లీ మెడలు ఒంచి తెలంగాణ రాష్ట్రన్ని సాధించిన ఘనత బాపు కేసిఆర్ కె దక్కుతుందని.. ఆయన చరిత్రలో నిల్చిపోతారని తెలంగాణ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా ఉంటారని కొనియాడారు. ఉద్యమమంలో నా పాత్ర కూడా ఉండడం చాల గర్వకారణమని రాష్ట్ర ప్రజలు మళ్లి కేసీఆర్ ముఖ్యమంత్రిగా రావాలని కోరుకుంటున్నారని మళ్లి రాబోయేది మన ప్రభుత్వమేనని బంగారు తెలంగాణ పునర్నర్మాణంలో భాగస్వాములమవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు అంబటి జగదీష్ ముదిరాజ్, పల్లె నర్సింగ్ రావు, జల్లి మోహన్, గుడి మధుసూధన్ రెడ్డి, ఈరెల్లి రవీందర్ రెడ్డి, ఆకిటి బాల్ రెడ్డి, ఎడ్ల పరమేశ్వర్, మాటేటి కైలాసం, గిరెడ్డి జనార్దన్ రెడ్డి, కొంపల్లి రాజు కుమార్, సదానంద్ చారి, మంగలి రమేష్, ఉపేందర్, బలరాం, మహిళా నాయకురాలు స్వప్న, విజయ, సువర్ణ, రేణుక, యువజన నాయకులు మేకల జీవన్, కల్వల సంతోష్ ముదిరాజ్, పాలమాకుల సురేష్, ఆకాష్, యాసరేని నరేష్, పొట్ట వినోద్, పొట్టోలు రాజు, కట్ట వీరారెడ్డి, కల్వల సురేష్, యెల్లబోయిన ప్రవీణ్, బండి లింగన్న, ఆటో యూనియన్, ఆటో ట్రాలీ యూనిన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం జెండా ఆవిష్కరణ

**జయభేరి, సైదాపూర్ :**

కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలం దుద్దేనపల్లి గ్రామంలో జూన్ 2 తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం జెండా ఆవిష్కరణ కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సెక్రెటరీ రావుల శ్రీనివాస్ యుగంధర్ రెడ్డి, పైడిపల్లి తిరుపతి గౌడ్, ఆడెపు రాజేందర్, తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, ఫీల్డ్ అసిస్టెంట్స సతీష్, హై స్కూల్ టీచర్స్, స్కూల్ పిల్లలు ఐకెపి సిఏలు కోడం హైమావతి, గుండేటి సునీత, అంగన్వాడి టీచర్ నిర్మల, ఆశా వర్కర్ లు మరికొందరు మహిళలు, గ్రామస్తులు పాల్గొనడం జరిగినది.




## మహిళా సంక్షేమానికి సంబంధించిన లబ్ధిదారులకు చెక్కులు

**జయభేరి, రంగారెడ్డి జిల్లా :**




తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో ఘనంగా కార్యక్రమం నిర్వహించబడింది. ఈ వేడుకకు ప్రభుత్వ ప్రధాన సలహాదారు వేం నరేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అమర వీరుల స్థూపానికి నివాళులు అర్పించి, జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం అమర వీరుల కుటుంబ సభ్యులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వేం నరేందర్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు వెనుక ఉన్న పోరాట చరిత్రను స్మరించుకుంటూ, అమర వీరుల త్యాగాలను గొప్పగా కొనియాడారు. తెలంగాణ రైజింగ్2047, ఆడబిడ్డలకు అండదండలు, ఇందిరా మహిళా శక్తి, ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం, 500 రూపాయలకే వంటగ్యాస్ సరఫరా, గృహ జ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, రైతులకు రుణ విముక్తి, రైతు భరోసా, ధాన్యం కొనుగోలు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఎస్సీ వర్గీకరణతో సామాజిక న్యాయం, యువతకు ఉపాధి, ఉద్యోగాల కల్పన, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ మోడల్ స్కూల్స్, అర్బన్ డెవలప్మెంట్, ఫ్యూచర్ సిటీ, విశ్వ వేదికపై తెలంగాణ, రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం, భూభారతి తదితర అంశాలపై ప్రసంగించారు. వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు వేడుకకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ సందర్భంగా మహిళా సంక్షేమానికి సంబంధించిన చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, వ్యవసాయ రంగ అభివృద్ధి, తెలంగాణ కళా వైభవాన్ని ప్రతిబింబించే అంశాలపై ఏర్పాటు చేసిన స్టాళ్లను ముఖ్య అతిథులు సందర్శించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు మల్రెడ్డి రంగారెడ్డి, వీర్లపల్లి శంకర్, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు చల్లా నర్సింహా రెడ్డి, కార్పొరేషన్ చైర్మన్లు మల్రెడ్డి రాంరెడ్డి, ఫయీం ఖురేషి, జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి, ఇతర జిల్లా అధికారులు, కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



## తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాలు

**జయభేరి, మేడ్చల్:**

తెలంగాణ రాష్ట్రం అన్ని విధాలుగా అభివృద్ధి చెందింది,రెవెన్యూ పరంగా కూడా అభివృద్ధి చెందింది అని రాచకొండ సీపీ సుధీర్ బాబు అన్నారు. అంబర్ పేట్ లోని సి ఏ అర్ హెడ్ క్వాటర్ లో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపి సుధీర్ బాబు మాట్లాడుతూ మహిళలను గౌరవించే సాంప్రదాయం తెలంగాణ రాష్ట్రంలో ఉంది. కాబట్టి మహిళల భద్రతకు పోలీస్ విభాగం కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తుంది.అనేక మైన చారిత్రాత్మక కట్టడాలు తెలంగాణ రాష్ట్రంలో ఉన్నాయని తెలిపారు. మరో మారు రాష్ట్ర ప్రజలకు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు.

## అవతరణ వేడుకలను అడ్డుకున్న మహిళలు

**జయభేరి, మెదక్ :**

వెల్దుర్తి (మం) హస్తాల్పూర్ గ్రామంలో రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను మహిళలు అడ్డుకున్నారు. గత కొన్ని రోజులుగా మిషన్ భగీరథ నీరు రాక గ్రామస్థులు ఇబ్బందులు పడుతున్నారు. గ్రామానికి నీరు సరఫరా చేశాక జెండా అవతరణ దినోత్సవ వేడుకలు జరపాలని మహిళలు నిరసన వ్యక్తం చేసారు.

# వెన్నుపోటు దినోత్సవం పోస్టర్ ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే అదీప్ రాజ్

జయభేరి, పరవాడ:



పరవాడ మండల వైసిపి పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షులు కోన రామారావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో పెందుర్తి మాజీ ఎమ్మెల్యే, పార్టీ సమన్వయకర్త అన్నంరెడ్డి అదీప్ రాజ్, వైసిపి రాష్ట్ర CEC సభ్యులు పైల శ్రీను వాస రావు ముఖ్య అతిథులుగా హాజరై పార్టీ నాయకులతో నూతన మండల కమిటీ కోరకు చర్చించి తదనంతరం వెన్నుపోటు దినోత్సవం పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అదీప్ రాజ్ గారు మాట్లాడుతూ వైసిపి పార్టీ ని బూత్ లెవెల్ నుండి సంస్థగతంగా బలోపేతం చెయ్యడమే లక్ష్యంగా పార్టీ అడుగులు వేస్తుందని అన్నారు. మండల స్థాయి నుండి గ్రామ స్థాయి వరకు పార్టీ కమిటీల నియామకం యుద్ధప్రాతిపదికన పూర్తిచేయాలని, నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి అందరూ అంకితభావంతో కలిసికట్టుగా పనిచేయాలని అన్నారు. అంకితభావం, కష్టపడేతత్వం, కెపాసిటీ ఉండే వ్యక్తులకు పార్టీ కమిటీల నియామకంలో ప్రాధాన్యత ఇస్తామన్నారు. పార్టీ పిలుపు మేరకు ప్రతీ కార్యక్రమంలో గ్రామ స్థాయి నుంచి చురుగ్గా పాల్గొనాలని సూచించారు. వైయస్ఆర్సీపీ అనుబంధ విభాగాలన్నీ పార్టీకి వెన్నెముకలాగా ఉండాలని గ్రామ స్థాయి నుంచి నియోజకవర్గ స్థాయి వరకు పార్టీ అనుబంధ విభాగాల కమిటీలు త్వరగా పూర్తి చేయాలని కోరారు. అదేవిధంగా నియోజకవర్గ స్థాయి నుండి గ్రామ స్థాయి వరుకు పార్టీ బలోపితానికి కృషి చేయాలి అని, కష్ట పడేవారికి వచ్చే వైస్సార్సీపీ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో మంచి భవిష్యత్ ఉంటుంది అని అన్నారు. ప్రజలను విస్మరించి కూటమి ప్రభుత్వం చేసిన మోసాలను జనంలోకి తీసుకెళ్ళడంలో జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కమిటీ మరియు అనుబంధ విభాగాలు కీలక పాత్ర పోషించాలని కూటమి ప్రభుత్వం లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలమీద పోరాడాలి అని పిలుపునిచ్చారు. అనంతరం వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి, వై.యస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు కూటమి ప్రభుత్వం 12 నెలలు కాలంలో రాష్ట్ర ప్రజలను మోసగించిన తీరును ఎండగడుతూ జూన్ 4వ తేదీన జరిగే వెన్ను పోటు దినోత్సవం పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం స్థానిక పార్టీ కార్యాలయం లో మాజీ ఎమ్మెల్యే అదీప్ రాజ్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. 2024 ఎన్నికల్లో అమలుకాని హామీలిచ్చి నమ్మించి అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా రాష్ట్ర ప్రజలను వెన్నుపోటు పొడిచి ఈ రాష్ట్ర భవిష్యత్తును ప్రశ్నార్ధకం చేసేవిదంగా కూటమి ప్రభుత్వం పరిపాలన ఉంది కాబట్టి మాజీ సీఎం వై.యస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు కూటమి ప్రభుత్వం ప్రజలను మోసగించిన తీరును ఎండగడుతూ జూన్4వ తేదీన జరిగే వెన్ను పోటు దినోత్సవం కార్యక్రమం ఉదయం 8 గంటలకు పెందుర్తి మండలం రాంపురం నుండి పెందుర్తి ఎమ్మార్వో కార్యాలయానికి ర్యాలీ గా వెళ్ళి సూపర్ సిక్స్ హామీల అమలు చేయాలని మెమోరండం కాపీను ఎమ్మార్వో గారికి అందజేసే ఈ యొక్క కార్యక్రమంలో ప్రతిఒక్కరూ పొల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ యొక్క కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు ,మాజీ సర్పంచ్ చుక్క రామునాయుడు, మండల వైస్ MPP లు బంధం నాగేశ్వరరావు, బూస అప్పలరాజు పార్టీ జిల్లా అదికార ప్రతినిధి కోటాన రాము, పార్టీ సర్పంచ్ లు వెన్నల అప్పారావు గొర్లి గోపి అమ్ములు, కుండ్రపు వరలక్ష్మీ సీతారామయ్య,పల్లా నాగమణి అప్పారావు(కబాడి),పెది శెట్టి పూజా శేఖర్, ఎంపీటీసీ గొర్లి వరలక్ష్మి ఎరుకు నాయుడు,మాజీ PACS చైర్మన్ బురద రాజు మండల యూత్ అధ్యక్షులు బండారు శ్రరణ్ కుమార్, కూండ్రపు అప్పల నాయుడు, బొద్దపు చిన్నారావు, ఎక్స ఎంపీటీసీ కావలి రాజు,కావలివాసు, పల్లా గోవింద్, SC సెల్ అధ్యక్షులు ఈదలపాక సన్యాసిరావు, మొల్లి వెంకట్ MA నాయుడు పైల వెంకటరావు, వెన్నల సింహాద్రి రోంగలి నాయుడు, ఎర్ర మసేన్, స్పీడ్ మసేన్ గండి సూరిబాబు, మాసవరపు అప్పారావ, కుండ్రపు ఉమామహేశ్వరి, నరేష్, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



## తల్లి తండ్రిని కోల్పోయిన పిల్లలు

■ అనాధలుగా మారిన ఇద్దరు పిల్లలు

జయభేరి, గజ్వేల్, జూన్ 02 :

సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలోని మల్లన్న సాగర్ ఆర్ అండ్ ఆర్ కాలనీ పల్లెపహాడ్ గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన రమేష్ అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. సంవత్సరం క్రితం వారి భార్య కూడా అనారోగ్యంతో మృతి చెందడంతో ఇద్దరు కొడుకులు అనాధలైనారు. ఒకరు 9 సంవత్సరాలు, రెండవ కొడుకు 6 సంవత్సరాలు వీరిది నిరుపేద కుటుంబం కాగా రెక్క ఆడితే గాని పూట గడవని పరిస్థితి వారిది. భార్యను మర్చిపోలేని భర్త సంవత్సరం నుండి భార్య జ్ఞాపకలతోనే గడుపుతూ వారి పిల్లలు పోషించుకుంటూ అనారోగ్యంతో మృతి చెందడంతో ఆ ఇద్దరు పిల్లలు అనాధలుగా మారారు. తండ్రిని ఎలాగైనా బతికించుకోవాలని చూసిన పిల్లలు పేదరికం వెంటాడడంతో తండ్రికి మెరుగైన వైద్యం చేపించలేకపోయామని తండ్రి మీద పడి కన్నీరు మున్నీరు అయ్యారు. తల్లి తండ్రి లేని పిల్లల దుఃఖాన్ని చూస్తూ ఈ కష్టం పరాయి వారికి కూడా రాకూడదని గ్రామంలోని ప్రజలు పిల్లల బాధను చూసి శోకసముద్రంలో మునిగిపోయారు. తండ్రి మృతి చెందిన పిల్లలకు సహాయం చేయడానికి గ్రామంలోని ప్రజలు, గ్రామ పెద్దమనుషులు, నాయకులు, యూత్ సంఘాలు ఎవరికి ఎంత తోచితే అంత డబ్బులను కుటుంబ సభ్యులకు అందజేసి మానవత్వం చాటుకున్నారు. ఈ డబ్బులతో వారి తండ్రి అంతక్రియలకు ఉపయోగపడతాయని తెలిపారు. అలాగే ఎవరైనా ఈ పిల్లలకు ఆర్థిక సహాయం చేసి పిల్లల్ని ఆదుకోవాలని గ్రామ ప్రజలు తెలిపారు.



## మరోసారి తడబడిన మంత్రి సురేఖ

జయభేరి, హనుమకొండ:




రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల సందర్భంగా చేసిన ప్రసంగంలో మంత్రి కొండా సురేఖ తడబడ్డారు. గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు అంటూ ప్రసంగం ముగించారు. ప్రసంగంలోనూ తప్పులు చదివారు. ఇటీవల ప్రపంచ సుందరిమణుల కార్యక్రమంలో కూడా మంత్రి సురేఖ మాట్లాడుతూ తడబడిన విషమయం తెలిసిందే. మంత్రి కొండా సురేఖ ప్రసంగం తరుచూ చర్చనీయాంశమవుతోంది. తాజాగా మంత్రి కొండా సురేఖ ప్రసంగాలు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి.

# సీఎం సభ ఏర్పాటు పనులను పరిశీలించిన ప్రభుత్వ విప్, జిల్లా కలెక్టర్

జయభేరి, తుర్కపల్లి, జూన్ 2 :



తుర్కపల్లి మండలం తిరుమలపూర్ గ్రామ పరిధిలో జూన్ 6వ తేదీన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్వహిస్తున్న బహిరంగ సభ పనులను ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య జిల్లా కలెక్టర్ హనుమంతరావు లు సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా సమావేశ షెడ్డు ఏర్పాటు, పార్కింగ్ స్థలాలను, హెలిపాడ్ స్థలాన్ని అడిషనల్ కలెక్టర్లు వీరారెడ్డి ,భాస్కర్ రావు లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా అన్ని శాఖల అధికారులతో రివ్యూ సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ సభ ఏర్పాటు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, పార్కింగ్ స్థలాలను నేటి నుండి పోలీసుల అధీనంలోకి తీసుకోవాలని అన్నారు. అన్ని శాఖల అధికారులు అందుబాటులో ఉండి పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మదర్ డైరీ చైర్మన్ గుడిపాటి మధుసూదన్ రెడ్డి ,ఆలేరు మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి ,డిపిఓ సునంద, జిల్లా రవాణా శాఖ అధికారి సాయి కృష్ణ, డిఆర్డిఓ నాగిరెడ్డి ఇరిగేషన్ డి ఈ శైలేందర్, డిఎంహెచ్వో మనోహర్, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శ్రీకాంత్, యాదగిరిగుట్ట సీఐ శంకర్ గౌడ్, తాసిల్దార్ దేశ నాయక్ ,ఎంపీడీవో వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ధనావత్ శంకర్ నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి ,విద్యుత్ శాఖ, ఇరిగేషన్ శాఖ, నీటిపారుదల శాఖ, అధికారులు పాల్గొన్నారు.



## విచారణకు వస్తా..

జయభేరి, హైదరాబాద్, జూన్ 2 :

కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలో భాగంగా నిర్మించిన అన్నారం, సుందిళ్ల బ్యారేజీలపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ విచారణ జరుపుతున్న విషయం తెలిసిందే. ఇప్పటికే కమిషన్ బ్యారేజ్ డిజైన్,నిర్మాణం,క్వాలిటీపై దర్యాప్తు చేసింది. పే అండ్ ఎకౌంట్స్, నీటిపారుదల, ఆర్థిక శాఖల ఉన్నతాధికారులు, నిర్మాణసంస్థల ప్రతినిధులను విచారించింది. అధికారులు.. మాజీ సీఎం కేసీఆర్తో పాటు మాజీ మంత్రి హరీష్‌రావుకు కూడా జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నోటీసులు జారీ చేసింది. వీరితో పాటు గతంలో కేసీఆర్ కేబినెట్ లో ఆర్థికశాఖ మంత్రిగా పనిచేసిన ఈటల రాజేందర్‌కు కూడా సమన్లు ఇచ్చింది. జూన్ 5న కేసీఆర్, జూన్ 6న హరీశ్‌రావు, జూన్ 9న ఈటల రాజేందర్ విచారణకు హాజరుకావాలని నోటీసులలో వెల్లడించింది. అయితే, జూన్ ఐదో తేదీకి బదులు 11న విచారణకు హాజరవుతానని కేసీఆర్ చెప్పారు.

కేసీఆర్ విజ్ఞప్తి మేరకు కమిషన్ విచారణ తేదీని మార్చింది. కేసీఆర్ ఈనెల 11న జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ముందు హాజరుకానున్నారు. కక్షపూరిత చర్యల్లో భాగంగానే కేసీఆర్‌ను విచారణకు పిలిచారంటూ పేర్కొంటున్నారు.

# కవులు, కళాకారులు, సాహితీవేత్తలను రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రూ. కోటి నగదు పురస్కారం



వారి కలం.. వారి గళం...
స్వరాష్ట్ర ఉద్యమ భాస్వరం.
వారి ఆట.. వారి పాట...
పోరాటాలకు రాచబాట.
అటువంటి తొమ్మిది మంది...
కవులు, కళాకారులు, సాహితీవేత్తలను రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రూ. కోటి నగదు పురస్కారంతో రాష్ట్ర ప్రజల తరపున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గౌరవ పురస్కారాలు అందజేశారు.
రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం శుభసందర్భంగా పరేడ్ గ్రౌండ్స్‌లో జరిగిన వేడుకల్లో కోటి రూపాయల నగదు పురస్కారాలను ముఖ్యమంత్రి వారికి అందించారు.
డా. బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయ ప్రాంగణంలో తెలంగాణ తల్లి విగ్రహ ప్రతిష్టాపన సందర్భంగా తెలంగాణ ఉద్యమ ప్రముఖులు తొమ్మిది మందికి ముఖ్యమంత్రి కోటి రూపాయల చొప్పున నగదు పురస్కారాన్ని ప్రకటించారు.
తెలంగాణ ఉద్యమంలో తమ కలం, గళంతో ప్రజలను చైతన్య పరిచిన కళాకారులు, సాహితీ ప్రముఖులు అందెశ్రీ, ఎక్కా యాదగిరి రావు, సుద్దాల అశోక్ తేజ, జయరాజు, పాశం యాదగిరి, దివంగత గూడ అంజయ్య (వారి తరపున కుమార్తె గూడ దేవనళిని), స్వర్గీయ గద్దర్ (వారి తరపున సతీమణి జి.విమల), విదేశీ పర్యటనలో ఉన్న గోరటి వెంకన్న తరపున ఆయన కూమార్తె సుప్రజ ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఈ నగదు పురస్కారాలను అందుకున్నారు. బండి యాదగిరి కుటుంబ సభ్యులు అందుబాటులోకి రాలేని కారణంగా వారికి ప్రకటించిన పురస్కారం అందజేయలేదు. అలాగే గతంలో ప్రకటించిన కాళోజీ నారాయణ రావు పురస్కారాన్ని ప్రముఖ రచయిత, సాహిత్యకారుడు నలిమెల భాస్కర్ కి అందించారు.

జయభేరి, హైదరాబాద్



## ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

జయభేరి, మేడిపల్లి :

పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ లలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీకార్యాలయంలో జాతీయ జెండాను మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి, పార్టీ జెండాను ప్రధాన కార్యదర్శి ఏడవల్లి రఘువర్ధన్ రెడ్డి ఆవిష్కరించారు. అదేవిధంగా తెలంగాణ అమరవీరుల స్తూపం, తెలంగాణ తల్లి విగ్రహాలకు పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. మున్సిపల్ అధికారులు, సిబ్బంది,నాయకులుతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ అమర వీరుల త్యాగం, ఉద్యమ నేత కేసీఆర్ అకుంఠిత దీక్ష సాహసం ఫలితంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించి నేటికీ 11 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు కొల్తూరి మహేష్, దొంతిరి హరి శంకర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, సీనియర్ నాయకులు లేతాకుల రఘుపతి రెడ్డి, ఏనుగు మనోరంజన్ రెడ్డి, జావీద్, నిర్మల, ప్రభు, సతీష్, శంకర్ గౌడ్, కిరణ్, సావిత్రి, సరస్వతి, వాణి, కళ్యాణి, సరిత, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

జెండావిష్కర చేసినమాజీజడ్పీటీసీ బోడుప్పల్ కార్పొరేషన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మంద సంజీవరెడ్డి



జయభేరి, మేడిపల్లి :

బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ లోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అథిదిగా మాజీ జడ్పీటీసీ పార్టీ అధ్యక్షుడు మంద సంజీవరెడ్డి హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సంజీవరెడ్డి రెడ్డి మాట్లాడుతూ.. 60 ఏళ్ల తెలంగాణ ప్రజల కలను ఒకేఒకడుగా బయలుదేరి అలుపెరుగని పోరాటం చేసి స్వరాష్ట్రాన్ని సాధించిన ఘనత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దకుతుందన్నారు. కాంగ్రెస్ హామీలు అమలు చేసే వరకు పోరాడుతామని ఆయన స్పష్టం చేశారు. కాంగ్రెస్ హయాంలో అన్ని వర్గాలకు అన్యాయం జరుగుతున్నదని అన్నారు. తెలంగాణకు కాంగ్రెస్, బీజే పీలు పార్టీ ద్రోహం, దగా చేశాయన్నారు. ప్రజలు ఇప్పుడు కేసీఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నా రని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ ప్రధాన కార్యదర్శి మీసాల కృష్ణ, మాజీ ఎంపీటీసీలు ప్రతాప్ రెడ్డి, నాగేశవర్రావు, BRS డివిజన్ ఇంచార్జిలూ, డివిజన్ అధ్యక్షులు, ఉద్యమకారులు, మాజీ ప్రజాప్రతినిధులు, యువజన నాయుకులు, పార్టీ కార్యకర్తలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి



జయభేరి, మేడ్చల్ :

క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని మైసమ్మగూడ ఆటో యూనియన్ అధ్యక్షుడు సత్యనారాయణ అన్నారు. ఆదివారం మైసమ్మగూడ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ టోర్నీలో దులపల్లి టీం మైసమ్మగూడ టీం ఫైనల్లో తలపడగా విజేతగా మైసమ్మగూడ టీం నిలిచింది. విజేతలకు ఆటో యూనియన్ తరుపున రూ.7 వేల నగదును బహుమతిగా అందజేశారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ యువత చిన్నతనం నుంచే క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలన్నారు. పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చని పేర్కొన్నారు. ఆటల్లో గెలుపోటలములు పట్టించుకోకుండా క్రీడా స్ఫూర్తిని చాటాలన్నారు. క్రీడల్లో ముందుకు సాగాలంటే సాధననే ముఖ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో నర్సింగ్ ముదిరాజ్, వెంకటేష్, రాజు, నాగరాజు, శేఖర్, విరేశ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా GHMC ప్రధాన కార్యాలయంలో జాతీయ జెండాను ఎగురవేశారు, జూన్ 2, 2014న ఏర్పడిన 29వ రాష్ట్రంగా తెలంగాణ ప్రయాణాన్ని సగర్వంగా స్మరించుకుంటూ, ప్రత్యేక రాష్ట్రం కోసం దశాబ్దాల ఆకాంక్షలను నెరవేర్చారు. డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి, కమిషనర్ GHMC R V కర్ణన్, & GHMC అధికారులు ఈ వేడుకల్లో పాల్గొన్నారు. తరువాత, హైదరాబాద్ హృదయానికి సేవ చేయడంలో వారి భద్రతను నిర్ధారిస్తూ, మా అంకితభావంతో ఉన్న GHMC పారిశుధ్యం, ఎంటమాలజీ, పశువైద్య కార్మికులకు PPE కిట్లను పంపిణీ చేశారు.

జయభేరి, హైదరాబాద్



## మాజీ మంత్రి హరీష్ రావుని కలిసిన మాజీ ఎమ్మెల్యేలు

**జయభేరి, దేవరకొండ :**

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మాజీ మంత్రి, సిద్దిపేట శాసన సభ్యులు తన్నీరు హరీష్ రావు ని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ మర్యాద పూర్వకంగా కలిసి సత్కరించారు. ఆయన వెంట మాజీ ఎమ్మెల్యేలు భూపాల్ రెడ్డి,భాస్కర్ రావు, చిరుమర్తి లింగయ్య, కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి,నరేందర్ రెడ్డి,మల్లికార్జున్ రెడ్డి,తదితరులు ఉన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు



**జయభేరి, ములుగు, జూన్ 02:**

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకుని ములుగు మండలం కొత్తూరు లో సోమవారం జాతీయ జెండాను కాంగ్రెస్ సీనియర్ నాయకులు పరుపుని అశోక్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజల ఉద్యమ ఆకాంక్ష గుర్తించి పక్క రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీ నష్టం జరుగుతుందని తెలిసి ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసిన ఘనత కాంగ్రెస్ అధినేత సోనియాగాంధీకి దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బాల మల్లేష్, కొటూరి మల్లేష్, వడ్ల శ్రీను, చెట్టి వెంకటేష్, కొటూరి నరేశ్, గుడెపు నరసింహా, కుమ్మరి పెంటయ్య, ఎర్ర వీరేశ్ తదితరులు పాల్గొన్నారు.

## మునిసిపల్ కార్యాలయం నుండి బస్టాండ్ వరకు ర్యాలీ



**జయభేరి, దేవరకొండ :**

100 రోజుల ప్రణాళిక లో భాగంగా స్థానిక మునిసిపల్ కార్యాలయం నుండి బస్టాండ్ వరకు ర్యాలీనిర్వహించి ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ర్యాలీ లో మునిసిపల్ కమీషనర్ వై. సుదర్శన్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు 100 రోజుల ప్రణాళికలో పారిశుద్యం మెరుగుపర్చడం, పట్టణ అభివృద్ధికి సంబంధించి ప్రణాళికలు , నీటి సరఫరా కు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమం లో సానిటరీ ఇన్స్పెక్టర్ శంకర్, ఏఈరాజు, టి.పి.బి.ఓ. వర్షిత, సీనియర్ అసిస్టెంట్ రాకేష్, ఎన్విరాంన్మెంట్ ఇంజనీర్ సక్రు నాయక్, మెప్మా టి.ఎం.సి. జగమంతు, వార్డు అధికారులు, మునిసిపల్ సిబ్బంది, మహిళా సంఘాల సభ్యులు, ఆర్.పి. తదితరులు పాల్గొన్నారు.

## ఎంకేఆర్ కళాశాలలో రాష్ట్ర అవతారత దినోత్సవ వేడుకలు



**జయభేరి, దేవరకొండ :**

మునగాల కొండలరావు ప్రభుత్వ డిగ్రీ కళాశాల(అటానమస్)లో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా. రమావత్ రవి మాట్లాడుతూ ఎన్నో ఆటంకాల తర్వాత ఎందరో అమరవీరుల కృషి ఫలితంగా తెలంగాణ రాష్ట్రం అవతరించింది అని తెలిపారు. బంగారు తెలంగాణ నిర్మాణంలో భాగంగా విద్యార్థులు బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ & అడ్మిషన్ కోఆర్డినేటర్ జి.కోటయ్య, దోస్త్ కోఆర్డినేటర్ సి.హెచ్. లింగమయ్య, డా.కె. పృథు, డా. కె.రేణుక,డా.వి.మకట్లాల్, తదితర అధ్యాపకులు కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నాగేంద్ర జాతీయ జండా నూ ఆవిష్కరించారు

**జయభేరి, దేవరకొండ :**

తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా CFC సెంటర్ లో. VDS. ఆధ్వర్యంలో టైలరింగ్, కంప్యూటర్ లలోశిక్షణ పొందు చున్న వాళ్ళ తో ఆవిర్భావ దినోత్సవన్ని ఘనంగా జరుపుకోవడం జరిగింది ముఖ్య అతిది గా P నాగేంద్ర విచ్చేసి జాతీయ జండా నూ ఆవిష్కరించారు.. శిక్షణ పొందిన వారికీ సర్టిఫికెట్లు P నాగేంద్ర చేతుల మీదుగా అందరికి సర్టిఫికెట్ లు అంద జేయడం జరిగింది. శిక్షణ పొందూచున్న మహిళలు P నాగేంద్ర ని &. నిహారిక ని ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అతిధులుగా... జాతీయ అవార్డు గ్రహీత. లావుడి బాషా నాయక్, నిహారిక, N రవి, N శాంతి, V గోపి, N జయ శిక్షణ పొందిన పొందు చున్నవారు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ జెండా.. పార్టీ జెండాను ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే

- ప్రజల జీవితాల్లో గుణాత్మక మార్పునకు ప్రభుత్వం కృషి చేయాలి
- ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవడంలో రేవంత్ సర్కార్ విఫలం
- తెలంగాణ రాష్ట్ర ప్రజలకు బీఆర్ఎస్ పార్టీయే శ్రీరామ రక్ష
- బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్



**జయభేరి, దేవరకొండ :**

ప్రజల జీవితాల్లో గుణాత్మక మార్పునకు ప్రభుత్వం కృషి చేయాలని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ పిలుపునిచ్చారు.తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సోమవారం నల్గొండ జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని,పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవడంలో రేవంత్ సర్కార్ ఘోరంగా విఫలమైందని దుయ్యబట్టారు. స్వయంపాలన స్ఫూర్తి కొనసాగాలని, ఇచ్చిన హామీలను అమలు చేస్తూ ప్రజల్లో విశ్వాసం నింపాలని రాష్ట్ర ప్రభుత్వానికి ఆయన సూచించారు. శాంతియుతంగా పార్లమెంటరీ పంథాలో కొట్లాడి స్వరాష్ట్రాన్ని సాధించుకున్నామని, ఉమ్మడి పాలనలో ఆగమైన తెలంగాణను స్వయం పాలనలో అభివృద్ధి చేసుకున్నామని పేర్కొన్నారు. సకలజనుల సంక్షేమాన్ని కొనసాగిస్తూ, సమస్త రంగాల్లో ప్రగతిని సాధిస్తూ, పదేండ్ల అనతికాలంలోనే తెలంగాణను దేశానికే ఆదర్శంగా నిలుపుకొన్నామని వివరించారు.

తెలంగాణ మరింత ప్రగతిని సాధిస్తూ, పాడి పంటలతో వర్ధిల్లుతూ, రైతులు, సబ్బండ కులాలు, సకలజనుల జీవితాలు సుఖ సంతోషాలతో నిండాలని ఆకాంక్షించారు. బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్ పాలనలో తెలంగాణ రాష్ట్రం సర్వముఖాభివృద్ధి చెందిందని, అన్ని రంగాల్లో ప్రగతి పథంలో ముందుకు దూసుకెళ్ళిందన్నారు. కేసీఆర్ పాలనలో క్షామం నుంచి సంక్షేమం వైపునకు దూసుకెళ్లిన తెలంగాణ రాష్ట్రం....రేవంత్ పాలనలో సంక్షేమం నుంచి క్షామం వైపునకు వెళ్ళిపోతోందని ఆందోళన వ్యక్తం చేశారు. వ్యవసాయ రంగం అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న చర్యలు శూన్యం అని ఆరోపించారు. కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ సర్కార్ పాలనలో తెలంగాణ రాష్ట్రం దేశానికే దిక్సూచిగా మారిందన్నారు. రేవంత్ సర్కార్ పాలనలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో తిరోగమనంలోకి వెళ్లిపోయిందని విమర్శించారు. పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం ఢిల్లీ పాలకుల కబంధహస్తాల్లోకి వెళ్ళిపోయిందన్నారు. అభివృద్ధి, ప్రజాసంక్షేమంలో వెనుకంజలోకి వెళ్లిపోయిందన్నారు. కేసీఆర్ హయాంలో పకడ్బందీగా అమలైన సంక్షేమ పథకాలకు రేవంత్ సర్కార్ తూట్లు పెట్టిందన్నారు. రాష్ట్ర ప్రజలతో కేసీఆర్ పాలననే కోరుకుంటున్నారని అభిప్రాయపడ్డారు. మార్పు కోసం కాంగ్రెస్ పార్టీకి ఓటేసిన ప్రతీ ఓటరు బాధపడుతున్నారని, రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి మళ్ళీ పట్టం కట్టేందుకు ప్రజలు సన్నద్ధం అవుతున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలకు బీఆర్ఎస్ పార్టీయే శ్రీరామ రక్ష అని ఆయన తెలిపారు.

# మూసివేసిన పాఠశాలలను తెరిపించాలి

**జయభేరి, దేవరకొండ :**




నల్గొండ జిల్లాలోనే 300 ప్రాథమిక పాఠశాలను మూసి వేయడాని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ దేవరకొండ శాఖ ఆధ్వర్యంలో తీవ్రంగా ఖండించారు. సోమవారం విలేకరుల సమావేశంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా హాస్టల్స్ కన్వీనర్ యలమల గోపీచంద్ మాట్లాడుతూ.. నల్లగొండ జిల్లాలో చాలా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలు అంపశయ్యపై ఉన్నాయని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆరోపిస్తూంది. జిల్లాలో సుమారు 300 ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలు మూతపడ్డాయని, ఇంకా 100 పాఠశాలలు మూసివేతకు సిద్ధంగా ఉన్నాయని,ఒక్క దేవరకొండ నియోజకవర్గంలోనే 130 పాఠశాలలు మూసి వేయబడ్డాయయి అంటే ప్రభుత్వ పాఠశాలల పరిస్థితి ఏ విధంగా ఉన్నదో అర్థం చేసుకోవచ్చని అన్నారు. ఒకవైపు రాష్ట్ర ప్రభుత్వం ప్రతి హ్యాబిటేషన్లో బడి ఉండాలని, మూసివేసిన బడులను తెరిపిస్తామని ప్రకటనలు చేస్తుందని గుర్తు చేశారు. మరోవైపు అధికారులు పాఠశాలలు మూసి వేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ స్వయంగా విచారణ జరిపించి హాబిటేషన్లో బడి ఈడు పిల్లలున్న ప్రతి బడిని తెరిపించాలని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ డిమాండ్ చేస్తుందని,లేకపోతే సమగ్ర కార్యాచరణ ప్రకటించి ఆందోళనలు నిర్వహించి ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకువస్తామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల మీద సవతి తల్లి ప్రేమ చూపిస్తుందని ఆరోపించారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులను ద్వితీయ శ్రేణి పౌరులుగా చూస్తుందని ఆరోపించారు. బడిబాటలాంటి ఆర్భాటమైన కార్యక్రమాలు నిర్వహిచి కేవలం టీచర్లపైనే బాధ్యత పెట్టడం సరి అయిన చర్య కాదని పేర్కొన్నారు. ప్రభుత్వ బడిని రక్షించుకోవాల్సిన బాధ్యత ఆ ఊరి ప్రజలందరి మీద ఉందని గుర్తు చేసారు. ప్రాథమిక పాఠశాలలో ప్రీ ప్రైమరీ విద్యను ప్రవేశపెట్టాలని, ప్రాథమిక పాఠశాలలో తరగతికి ఒక ఉపాధ్యాయుడిని నియమించి ప్రాథమిక పాఠశాలలకు జీవం పోయాలని అని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో గురుకుల పాఠశాలలో అమలు చేసే మెనూ అమలు చేయాలని, ప్రభుత్వ పాఠశాలలను సెమీ రెసిడెన్షియల్ పాఠశాలలుగా మార్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నగర హాస్టల్స్ కన్వీనర్ తులసిరామ్, మోడల్ కళాశాల జాయింట్ సెక్రెటరీ వినయ్, సాయి, హేమసుందర్, విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.



## జింకను రక్షించిన ఫారెస్ట్ అధికారులు

**జయభేరి, తుర్కపల్లి, జూన్ 2 :**

తుర్కపల్లి మండలం చిన్న లక్ష్మాపురం, పొట్టి మర్రి తండ గ్రామాల మధ్య వ్యవసాయ బావిలో కొండ గొర్రె(జింక) ఆదివారం పడ్డట్టు సమాచారం తెలవడంతో అటవీ శాఖ అధికారులు డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ అహ్మద్ హుస్సేన్ సంఘటన స్థలానికి చేరుకొని అట్టి జింకను గ్రామస్తుల నుండి స్వాధీన పరచుకున్నారు .తుర్కపల్లికి తీసుకొని వచ్చి సోమవారం రోజున పశు వైద్యశాలలో డాక్టర్ తో వైద్యం చేపించి ఆరోగ్యంగా ఉందని నిర్ధారించిన తర్వాత పై అధికారుల ఆదేశాలు మేరకు అటవీ ప్రాంతంలో వదిలి పెట్టడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

# పోచంపల్లి బ్యాంకు సేవల్లు సద్వినియోగం చేసుకోవాలి

- బ్యాంకు చైర్మన్ తడక రమేష్
- ఘనంగా కొండమల్లేపల్లి పోచంపల్లి బ్యాంక్ ప్రథమ వార్షికోత్సవం
- ఖాతాదారుడి నామినికి పిఎంఎంజెవై ఆక్సిడెంటల్ చెక్కు అందజేత




**జయభేరి, కొండమల్లేపల్లి :**

పోచంపల్లి బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోవాలని పోచంపల్లి బ్యాంకు చైర్మన్ తడక రమేష్ ఖాతాదారులకు సూచించారు. సోమవారం కొండమల్లేపల్లి పోచంపల్లి బ్యాంకు వార్షికోత్సవం, ఖాతాదారులతో సమావేశంలో సీఈఓ శ్రీ సీత శ్రీనివాస్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఖాతాదారులకు ఎల్లవేళలా సేవలందించడానికి బ్యాంకు సిబ్బంది అందుబాటులో ఉంటారని, కొండమల్లేపల్లి ప్రాంతానికి చెందిన వ్యాపారస్తులు, రైతులు, ఖాతాదారులు బ్యాంకు సేవలను వినియోగించుకోవాలని, తక్కువ వడ్డీతో రుణాలు అందజేస్తున్న బ్యాంకు పోచంపల్లి బ్యాంక్ అన్నారు. అదేవిధంగా కొండమల్లేపల్లి పట్టణానికి చెందిన మేగావత్ తావు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించడంతో మృతుడి కుటుంబానికి బ్యాంకు నందు ఖాతా ఉన్నందున ప్రమాద బీమా కింద నామినికి లక్ష రూపాయల చెక్కును అందించడం జరిగింది. ఒక సంవత్సరం లోనే బ్రాంచ్ యొక్క డిపాజిట్లు ఆరు కోట్లు, లోన్స్ 13 కోట్ల 50 లక్షలు, మొత్తంగా 19 కోట్ల 50 లక్షల రూపాయల వ్యాపారం జరిగిందని, ఇట్టి వ్యాపారానికి సహకరించిన కొండమల్లేపల్లి పట్టణ వాసులకు ఖాతాదారులకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ పులిజాల సతీష్, అకౌంటెంట్ వనం భాగ్యశ్రీ, ఆఫీసర్లు గంజి శివకుమార్, పోలపల్లి కోటయ్య, సామలేటి రమేష్, సత్యనారాయణ, ఖాతాదారులు చిట్టేడు ప్రభాకర్, శ్రీనివాస్ రెడ్డి, కేసాని లింగారెడ్డి, పాంపాటి శ్రీధర్, వినోదాచారి తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ నిర్మాణాలపై కొరడా ఝుళిపించిన హైడ్రా

- ఓ వెంచర్ లో కబ్జా చేసిన ప్లాట్లు, ప్రహరీ గోడ కూల్చివేత
- అక్రమ నిర్మాణాలను ఉపేక్షించేది లేదన్న హైడ్రా అధికారులు



**జయభేరి, శామీర్ పేట్, జూన్ 02 :**

తూంకుంట లోని నార్త్ పార్క్ లో గల వెంచర్ లో 2200 గజాల పార్కు స్థలం మరియు 4 ప్లాట్లను కొందరు ఆక్రమించి కబ్జా చేశారు. అంతే కాక అందులో ఓ ఇంటి నిర్మాణం చేపట్టి ప్రహరీ గోడను ఏర్పాటు చేశారు. అయితే ఈ కబ్జా విషయంమై నార్త్ పార్క్ అవెన్యూ ప్లాట్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు హైడ్రా కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. దీంతో స్పందించిన హైడ్రా అధికారులు ఇన్స్ స్పెక్టర్ నరేష్ ఆధ్వర్యంలో తన సిబ్బందితో అక్కడకు చేరుకుని వెంచర్ లో అక్రమంగా నిర్మించిన 2 గదులు, ప్రహరీ గోడను కూల్చి వేశారు. ఎవరైనా అక్రమంగా స్థలాలను కబ్జా చేస్తే ఉపేక్షించేది లేదని హైడ్రా అధికారులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ అధికారి శ్రీధర్, శానిటరీ ఇన్స్ స్పెక్టర్ రూప, టౌన్ ప్లానింగ్ సిబ్బంది, వార్డు అధికారులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్సీ ఓకే.. మంత్రి పదవి ఎప్పుడు?

**జయభేరి, హైదరాబాద్ :**

తెలంగాణలో అదికార పార్టీ కాంగ్రెస్ లో మంత్రి పదవులను ఆశిస్తున్న వారి సంఖ్య అంతకంతకూ పెరిగిపోతోంది. మంత్రివర్గ విస్తరణ అదుగో, ఇదుగో అంటూ అధిష్ఠానం కాలయాపన చేస్తున్న కొద్దీ కొత్తగా ఆశావహులు చేరిపోతున్నారు. ఫలితంగా మంత్రి పదవుల కోసం పోటీ ఓ రేంజిలో పెరిగిపోతోంది. ఈ పోటీ, నేతల మధ్య మాటల తూటాలు, ఇవేవీ పట్టని పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జీ మీనాక్షి నటరాజన్ మాత్రం తన పని తాను చేసుకుని పోతున్నారు. ఆయా నేతలను పిలిచి వేర్వేరుగా భేటీ అవుతున్నారు. అందులో బాగంగా సెలవు దినం ఆదివారం ఇటీవలే ఎమ్మెల్సీలుగా ఎన్నికైన సినీ నటి విజయశాంతి, పార్టీ సీనియర్ నేత అద్దంకి దయాకర్ లు మీనాక్షితో భేటీ అయ్యారు. మీనాక్షితో విజయశాంతి భేటీ సుమారుగా 15 నిమిషాల పాటు సాగింది. ఈ భేటీలో బీసీ కోటాలో తనకు మంత్రి పదవి ఇవ్వాల్సిందేనని విజయశాంతి డిమాండ్ చేసినట్టు సమాచారం. అంతే కాకుండా పార్టీకి వెన్నుదన్నుగా నిలిచిన తనకు మంత్రి పదవికి అన్ని రకాలుగా అర్హతలు ఉన్నాయని ఆమె చెప్పుకొచ్చారు. ఉద్యమంలో తన పాత్ర, ఏ పార్టీలో ఉన్నా కూడా తెలంగాణను ప్రత్యేక రాష్ట్రంగా సాధించడమే లక్ష్యంగా సాగానని తెలంగాణను ప్రత్యేక రాష్ట్రంగా ఇచ్చిన కాంగ్రెస్ కు వెన్నుదన్నుగా నిలిచానని కూడా ఆమె వివరించారట. రాజకీయాల్లో తన సీనియారిటీ, వైరి వర్గాలను తాను ఎదురుకొంటున్న ఉన్నాడు తీరులనూ రాములమ్మ ఆమెకు వివరించినట్లు సమాచారం. విజయశాంతి చెప్పినవన్నీ నోట్ చేసుకున్న మీనాక్షి చూద్దాం అంటూ ఆమెకు చెప్పి పంపారట. పార్టీని ఆది నుంచి అంటి పెట్టుకుని ఉన్న వారిలో తాను ఒకడినని దయాకర్ తనను తాను మీనాక్షి ముందు ప్రొజెక్ట్ చేసుకునే యత్నం చేశారట. ఏళ్లుగా ఎలాంటి పదవులు దక్కకున్నా పార్టీనే నమ్ముకుని ఉన్నానని, ఇప్పటికి గానీ తనకు ఎమ్మెల్సీ పదవి దక్కిందని ఆయన చెప్పారట ఇలాంటి కీలక సమయంలో తనలాంటి పార్టీ విధేయులకు మరిన్ని అవకాశాలు కల్పిస్తే ప్రజల్లో పార్టీకి మంచి మైలేజీ పెరుగుతుందని తెలిపారట. తెలంగాణకు ముందు, తెలంగాణ వచ్చిన తర్వాత తనను పలు పార్టీలు ఎన్నెన్నో ప్రలోభాలకు గురి చేశాయని, తాను మాత్రం పార్టీనే నమ్ముకుని ఉన్నానని తెలిపారట. ఈ నేపథ్యంలో అన్ని పరిస్థితులను పరిశీలించిన తనకు మంత్రి పదవి కేటాయించాల్సిందేనని ఆయన మీనాక్షిని కోరారట.

# ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం

■ రాష్ట్ర ఆవిర్భావ సందర్భంగా రైతుకులకు నాణ్యమైన విత్తనాల విత్తనాల బాగ్ లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్

**జయభేరి, షాద్ నగర్, జూన్ 02 :**

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని షాద్ నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటుచే కార్యక్రమంలో ఇతర కొండ రైతు నేస్తం పథకంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ రైతులకు నేను పంట విత్తనాల బ్యాగులను అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా రైతుల సంక్షేమం కోసం అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతుందని అందులో భాగంగా రైతు ఎక్కడ మోసపోకుండా నకిలీ విత్తనాలను అరికట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం కఠినమైన చర్యలు తీసుకుంటుందని ప్రతి ఒక్క రైతు రాజు కాపాలనే లక్ష్యంతో విత్తనాలను ప్రజలకు అందించేందుకు కృషి చేస్తుందనీ అందులో భాగంగా రైతు నేస్తం పథకం ద్వారా రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించడం




జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ బాబర్ అలీ ఖాన్, షాద్ నగర్ ఇన్చార్జ్ ఏడి అగ్రికల్చర్ నిశాంత్ కుమార్, ఫరూక్ నగర్ వ్యవసాయ విస్తరణ అధికారి తేజ్ కుమార్, శ్రీకాంత్ రెడ్డి, బాలరాజు గౌడ్,గంగ మోని సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.



## జనసేన క్రియాశీలక సభ్యత్వ కిట్లు పంపిణి

**జయభేరి, పరవాడ:**

డిప్యూటీ సీఎం,జన సేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ కార్యకర్తల భరోసా కల్పించడం కోసం ఏర్పాటు చేసిన క్రియాశీలక సభ్యత్వం కిట్లు పెందుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు ఆదేశాలు మేరకు పెదముషిడివాడ పంచాయతీలో జన సేన పార్టీ క్రియాశీలక సభ్యత్వం కిట్లు పంపిణి చేశారు.ఈ కార్యక్రమానికి జన సేన నాయకులు బలిరెడ్డి అప్పారావు, కరణం నర్సింగరావు,వార్డ్ మెంబెర్ మాణిక్యం, బోండా అచ్చిబాబు, చుచ్చపట్ల నాగరాజు,బలిరెడ్డి అప్పారావు,గొంతిన నాగేశ్వరరావు, బలిరెడ్డి నూకరాజు,దాలిబోయిన దేవుడు, గుండు నూకరాజు,బలిరెడ్డి నాయుడు, బలిరెడ్డి సతీష్,రావాడ శివ శంకర్, పిల్లా వెంకటేష్, పిల్లా ఉమామహేశ్వరరావు,బోండా రవి,తేలు పైడిరాజు జనసైనికులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## ప్రభుత్వ బడులను బలోపేతం చేయాలి

**జయభేరి, తుర్కపల్లి, జూన్ 2 :**

ప్రభుత్వం బడులను బలోపేతం చేయాలని పి ఆర్ టి యు రాష్ట్ర ఉపాధ్యాయ మాసపత్రిక ప్రధాన సంపాదకులు బల్ల ఉపేంద్రరావు అన్నారు. సోమవారం తుర్కపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పిఆర్టియు మండల అధ్యక్షుడు బాశెట్టి విష్ణు అధ్యక్షతన డీఎస్సీ 2019 24 లో నూతనంగా మండలానికి విచ్చేసిన ఉపాధ్యాయులకు సర్వీస్ రిజిస్టార్లను అందజేశారు .సర్వీస్ రిజిస్టర్ లను మల్కాపూర్ ప్రధానోపాధ్యాయుడు ఈగ శ్రీనివాస్ ఆర్థిక సౌజన్యంతో అందజేసినట్టు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడిబాట కార్యక్రమంలో విజయవంతం చేసి విద్యార్థుల నమోదును పెంచాలని, ప్రతి ప్రాథమిక పాఠశాలలో తరగతికి ఒక టీచర్ను ఇవ్వాలని, ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు .ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు కుంట్ల అమరేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి గడసందుల మధుసూదన్, జిల్లా గౌరవాధ్యక్షుడు కంచర కుంట్ల వీరారెడ్డి, తుర్కపల్లి ప్రధానోపాధ్యాయుడు రాంపల్లి శ్రీనివాస్, సంకేపల్లి సంపత్ రెడ్డి, కాటబత్తిని అంబదాస్, పలుగుల సతీష్ కుమార్, మల్లేశం, నర్సింహారావు, విశ్వేశ్వరరావు, నరసింహస్వామి, బూడేటి వేణు మల్లం చంద్రమౌళి, వెంకటలక్ష్మి, మీనాదేవి, చంద్రకళ, కోటేశ్వరి పాల్గొన్నారు.

## కేటీఆర్ కి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు

■ డల్లాస్ లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ని కలిసిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి

**జయభేరి, షాద్ నగర్, జూన్ 02 :**

అమెరికాలోని డల్లాస్ లో జరుగుతున్న తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ మరియు బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ వేడుకలకు ముఖ్య అతిదిగా హాజరైన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్.

ఈ సందర్భంగా ఉమ్మడి మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి కేటీఆర్ కి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అదే సమయంలో నవీన్ రెడ్డి మహబూబ్ నగర్ ఎమ్మెల్సీగా ఎన్నికై నేటికీ సంవత్సరం పూర్తి కావడంతో ఎమ్మెల్సీ నవీన్ రెడ్డిని కేటీఆర్ అభినందిస్తూ 2023 సాధారణ ఎన్నికల తర్వాత పాలమూరులో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో



ఎమ్మెల్సీగా నీగెలుపుతో నాయకులకు కార్యకర్తలకు ఎంతో ధైర్యాని పెంచిందని శుభాకాంక్షలు తెలియజేశారు. రానున్న రోజుల్లో మరిన్ని పదవులు అధిరోహించాలని ఎమ్మెల్సీ నవీన్ రెడ్డిని ఆశీర్వదించారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్.

## పెన్షనర్స్ భవననిర్మాణ నిధికి విరాళం అందజేత

**జయభేరి, దేవరకొండ :**

స్థానిక తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం భవన నిర్మాణ నిధికి సంఘం సీనియర్ సభ్యులు అలంపల్లి గురునాధంమహేశ్వరమ్మ రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు దంపతులు రూ. 10,000 విరాళం తన 80వ పుట్టినరోజు సందర్భంగా అధ్యక్షులు, కార్యదర్శి, కోశాధికారి తాడిశెట్టి నరసింహ, అంకం చంద్రమౌళి, పంగునూరు లింగయ్యలకు అందజేసినారు.దాత దంపతులను శాలువ పూలదండలతో సన్మానించడం జరిగినది.అనంతరం హాజరైన మిత్రులకు భోజనము ఏర్పాటు చేసినారు. ఈ సందర్భంగా అలంపల్లి గురునాధం మాట్లాడుతూ.. మాపెన్షనర్స్ సంఘం నాయకులు, కార్యవర్గం




చక్కగా పనిచేస్తూ సభ్యుల అవసరాలు తీరుస్తున్నారు అన్నారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, జిల్లా కార్యదర్శి కంచర్ల నారాయణ రెడ్డి, సహా అధ్యక్షులు గంగిడి దామోదర్ రెడ్డి, ఉపాధ్యక్షులు ఆకులపల్లి ఐజాక్, పడమటి శాంతకుమారి, కార్యనిర్వాహక కార్యదర్శి మహమ్మద్ యూసుఫ్ షరీఫ్, కార్యవర్గ సభ్యులు, మోటమర్రి పురుషోత్తం, గుమ్మడవల్లి కోటయ్య, బోలుసాని సత్యనారాయణ, 30మంది సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం

■ తెలంగాణ ఖ్యాతిని విశ్వవ్యాప్తం చేద్దాం కేశం పేట్ మాజీ జెడ్పిటిసి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి




**జయభేరి, షాద్ నగర్ జూన్ 02 :**

కేశంపేట మండల కేంద్రంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని ఎంపీడీవో, ఎంఆర్ఓ ఆఫీస్ నందు స్థానిక ఎమ్మార్వో, ఇంచార్జ్, ఎంపీడీవో, ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి హాజరైన మాజీ జడ్పిటిసి విశాల శ్రావణ్ రెడ్డి. ఈ సందర్భంగా శ్రావణ్ రెడ్డి మాట్లాడుతూ ఎంతోమంది విద్యార్థుల త్యాగ ఫలితంతో పోరాటాలు చేసి సాధించుకున్న తెలంగాణ అని తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన అమరులకు జోహారులు అని అన్నారు. ఈ కార్యక్రమంలో కేశంపేట మండల నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**జయభేరి, తుర్కపల్లి, జూన్ 2 :**

తుర్కపల్లి మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భవ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ దేశ నాయక్, ఎంపీడీవో కార్యాలయంలో ఇన్చార్జి ఎంపీడీవో వెంకటేశ్వర్లు, పోలీస్ స్టేషన్లో ఎస్సై తక్యుద్దీన్, పశు వైద్యశాలలో డాక్టర్ రామచంద్రారెడ్డి ,ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ రుచిరారెడ్డి, ఎమ్మార్సీ కార్యాలయంలో ఎంఈఓ మాలతి, పిఎసిఎస్ కార్యాలయంలో చైర్మన్ సింగిరెడ్డి నరసింహారెడ్డి, విద్యుత్ సబ్ స్టేషన్ లో ఏ ఈ బిక్షపతి, వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏవో శ్రీ ఉమా, గ్రామపంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శి శైలజ, తెలంగాణ తల్లి విగ్రహం వద్ద కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ధనావత్ శంకర్ నాయక్ బీఆర్ఎస్ మండల పార్టీ కార్యాల



యంలో మండల పార్టీ అధ్యక్షుడు పిన్నపురెడ్డి నరేందర్ రెడ్డి, బిజెపి పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు మేకల శ్రీనివాస్ యాదవ్, అన్ని గ్రామాల్లో గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో పంచాయతీ కార్యదర్శులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు, వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతుకు అస్వస్థత

**జయభేరి, అదిలాబాద్ :**

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా పెంచికల్పేట మండలంలోని జైహింద్ పూర్ లో పోడు రైతులు ఆందోళన చెందుతున్నారు. పోడు భూముల్లో నిద్రిస్తున్న సమయంలో చౌదరి నగేశ్ అనే రైతు అస్వస్థతకు గురి అయ్యాడు. పోడు భూములలో మొక్కలు నాటేందుకు ఫారెస్ట్ అధికారులు రావడంతో రాత్రి వేళ గత మూడు రోజులుగా పోడు భూముల్లో రైతులు, గ్రామస్థులు నిద్రిస్తున్నారు. ఈ క్రమంలో చౌదరి నగేశ్ అనే రైతుకు నిద్రిస్తున్న సమయంలో ఆస్వస్థతకు గురి అయ్యాడు. 108 వాహనం రాకపోవడంతో నిద్రిస్తున్న ప్రాంతం నుండి ఎడ్లబండి పై గ్రామానికి తీసుకు వెళ్లి ఆటోలో కాగజ్ నగర్ లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి స్థానిక రైతులు, గ్రామస్థులు తీసుకు వెళ్లారు. గత మూడు రోజులుగా ఫారెస్ట్ అధికారులు తమ భూముల్లో మొక్కలు నాటేందుకు వచ్చి కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నారని రైతులు గ్రామస్థులు ఆందోళన చెందుతున్నారు.

## నూతన రేషన్ డిపో ఏర్పాటుకై మండల అధికారులకు వినతిపత్రం అందజేత

■ అనకాపల్లి ఐధ్వ జిల్లా అధ్యక్షరాలు పి పి మాణిక్యం ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేత

**జయభేరి, పరవాడ:**

అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా ఆధ్వర్యంలో పరవాడ జేఎన్ఎంఆర్ కాలనీలో కొత్తగా రేషన్ డిపో ఏర్పాటు చెయ్యాలని మండల అధికారులు ఎంపీడీఓకి ఎమ్మార్వోకి వినతిపత్రం అందజేశారు. సుమారు 1500 ఇల్లు ఉన్న సుముహం అలాగే పక్కనే టీడ్కో హౌస్ లో 512 ఇల్లులు ఉన్నాయినీ ఈ కుటుంబాలకి అన్నిటికి రేషన్ డిపో ఏర్పాటు చేయాలని దీనిపై అధికారులు ప్రభుత్వం ఆలోచన చెయ్యాలని కోరారు. గొర్లివానిపాలెం పంచాయతీలో డిపో ఉండడం వలన రెండు కిలోమీటర్ల దూరం



నడిచి వెళ్లి పడి కాపులు కాసిన రేషన్ దొరకలేని పరిస్థితి ఉంటుందని ప్రజలు ప్రతిరోజు కాళ్లు అరిగేలా తిరుగుతున్నారని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం వినతిపత్రంలో తెలిపారు. కమిటీ సభ్యులు ప్రెసిడెంట్ అమ్మబంగారమ్మ, సెక్రటరీ అన్నపూర్ణ, కమిటీ సభ్యులు సంతోషి, అబద్ధం కనకమాలక్ష్మి, రవణమ్మ, వరలక్ష్మి, మంగ, గోపాల్ రావు, లక్ష్మి పాల్గొన్నారు.

## సమ్మింగపాలెం డ్రైనేజ్ సమస్యపై ఎంపీడీఓ కి ఫిర్యాదు




**జయభేరి, పరవాడ:**

ముత్యాలమ్మ పాలెం పంచాయతీ పరిధిలో సమ్మింగపాలెం గ్రామంలో డ్రైనేజ్ సమస్య పై సోమవారం మండల ఎంపీడీఓకి ఆ గ్రామ ప్రజలు వినతిపత్రం అందజేశారు. గ్రామంలో మురుకి సమస్య ఎక్కువుగా ఉంది అని,మురికి నీరు అంతా రోడ్లు పైకి వచ్చి పారుతుందని దీని వలన ప్రజలు తీవ్ర ఇబ్బందులకు పడుతున్నారని దీనిపై స్థానిక సెక్రటరీకి ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని వినతిపత్రంలో తెలిపారు.దీనిపై అధికారులందరు స్పందించి తమ గ్రామాన్ని శుభ్రం చేసే చర్యలు చెప్పేట్టాలని తెలిపారు.

## కనకదుర్గమ్మ ఆలయానికి విరాళంగా గిల్స్

■ చేపిస్తున్న తాజా మాజీ సర్పంచ్ తిర్మల్ రెడ్డి



**జయభేరి, గజ్వేల్, జూన్ 02 :**

పాములపర్తి గ్రామంలో నూతనంగా నిర్మించిన కనకదుర్గమ్మ ఆలయానికి తాజా మాజీ సర్పంచ్ తిర్మల్ రెడ్డి గారు గ్రిల్స్ చేపిస్తాను అన్ని చెప్పి ఆలయ నిర్వహకులకు అమౌంట్ ఇవ్వడం జరిగింది. పాల్గొన్నవారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కనకయ్య గౌడ్, క్రాంతికుమార్, బోయిని లక్ష్మణ్, చెక్కాలి మలేష్, మల్లయ్య, కనకయ్య, లక్ష్మణ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.


## ఎంపీడీవో గా పూర్తి అదనపు బాధ్యతలు స్వీకరించిన వెంకటేశ్వర్లు



**జయభేరి, తుర్కపల్లి, జూన్ 2 :**

తుర్కపల్లి మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం ఎంపీడీవో గా పూర్తి అదనపు బాధ్యతలను వెంకటేశ్వర్లు స్వీకరించారు. మే 31న ఎంపీడీవో ఝాన్సీ లక్ష్మీబాయి పదవీ విరమణ చేసినందున ముఖ్య కార్యనిర్వాహణాధికారి జిల్లా ప్రజా పరిషత్ ఉత్తర్వుల మేరకు వెంకటేశ్వర్లు ను మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా పూర్తి అదనపు బాధ్యతలను అప్పగించారు. ఈ సందర్భంగా ఆయనను కార్యాలయ సిబ్బంది సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ ప్రవీణ్ కుమార్, జూనియర్ అసిస్టెంట్లు సంతోష్, జహంగీర్, ఈసీ యశోద, టి ఏ భాస్కర్, కార్యాలయ సిబ్బంది భాగ్యమ్మ, శ్రీనివాస్, ఇమ్రాన్, శేఖర్, భాస్కర్ పాల్గొన్నారు.

## ఎస్సైని మర్యాదపూర్వకంగా కలిసి సన్మానం చేసిన బిఆర్ఎస్ నాయకులు



**జయభేరి, కొండమల్లేపల్లి :**

కొండమల్లేపల్లి మండలానికి నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన రమేష్ ని కొండమల్లేపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు కలిసి సన్మానించారు. ఎస్సైని కలిసిన వారిలో బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కేసాని లింగారెడ్డి, బి ఆర్ ఎస్ పార్టీ యువజన విభాగం మండల అధ్యక్షులు రమావత్ తులసిరామ్ నాయక్ , రావుల వెంకటయ్య, నేనవత్ శంకర్ నాయక్ పెద్దిశెట్టి సత్యం, శేఖర్, లింగం,తోటపల్లి వెంకటేష్, జగ్రు, కృష్ణ,కోటేష్ తదితరులు ఉన్నారు.

ప్రభాత
జయభేరి
సినిమా
03-06-2025
మంగళవారం
jayabheridaily.com



# విశ్వద నాయకా విహిత వీరా..

లెజెండరీ యాక్టర్ కమల్‌హాసన్, విఖ్యాత దర్శకుడు మణిరత్నం కాంబినేషన్‌లో రానున్న పాన్ ఇండియా గ్యాంగ్‌స్టర్ డ్రామా 'థగ్ లైఫ్'. శింబు, అశోక్ సెల్వన్, త్రిష కృష్ణన్, అభిరామి కీలక పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రం ఈ నెల 5న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఏ.ఆర్.రెహమాన్ స్వరకల్పనలో ఇప్పటికే ఈ సినిమా నుంచి మూడు పాటలు విడుదల కాగా, సోమవారం నాలుగో పాటను విడుదల చేశారు. 'విశ్వద నాయకా.. విహిత వీరా.. మనసు నీకై.. రథమై రాదా..' అంటూ సాగే ఈ పాటను అనంత శ్రీరామ్ రాయగా, అలెగ్జాండర్ జాయ్ ఆలపించారు. ప్రశాంత్ వెంకట్ రాసిన ర్యాప్‌ను ఏ.ఆర్ అమీన్ అద్భుతంగా ఆలపించారు. ఈ పాటకు ఈ ర్యాప్ స్పెషల్ ఎట్రాక్షన్‌గా నిలిచింది. ఇందులోని కమల్‌హాసన్ పాత్రను ప్రజెంట్ చేసేలా ఈ పాట సాగింది. ఈ పాటలో కమల్‌హాసన్ డిఫరెంట్ అవతారాల్లో కనిపిస్తుండటం విశేషం. రాజ్‌కమల్ ఫిల్మ్స్ ఇంటర్నేషనల్, మద్రాస్ టాకీస్, రెడ్ జాయింట్ మూవీస్ నిర్మించిన ఈ చిత్రాన్ని శ్రేష్ట్ మూవీస్ ద్వారా ఎన్. సుధాకర్‌రెడ్డి తెలుగులో విడుదల చేస్తున్న విషయం విదితమే. కోర్టుకెళ్లిన కమల్.. ఇదిలావుంటే.. 'థగ్‌లైఫ్' సినిమా విడుదల తేదీ దగ్గర పడుతున్న నేపథ్యంలో కర్ణాటకలో 'థగ్ లైఫ్' సినిమాను ప్రదర్శించుకునేందుకు వీలుగా ఆదేశాలు జారీ చేయాలని కోరుతూ కమల్‌హాసన్ కర్ణాటక హైకోర్టును ఆశ్రయించారు. 'థగ్ లైఫ్' ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో తమిళం నుంచే కన్నడ భాష పుట్టిందని కమల్‌హాసన్ చేసిన వ్యాఖ్యలు కర్ణాటకలో తీవ్ర దుమారాన్ని రేకెత్తించాయి. కమల్ క్షమాపణ చెప్పకపోతే 'థగ్ లైఫ్' విడుదలను రాష్ట్రంలో అడ్డుకుంటామని కర్ణాటక ఫిల్మ్ ఛాంబర్ స్పష్టం చేసింది. దీంతో న్యాయపరమైన జోక్యాన్ని కోరుతూ కమల్ కోర్ట్‌ను ఆశ్రయించారు.

# కోహినూర్ కహానీ?



పవన్‌కల్యాణ్ 'హరిహర వీరమల్లు - పార్ట్ 1' సినిమా ఈ నెల 12 నుంచి థియేటర్లలో సందడి చేయనున్న విషయం తెలిసిందే. క్రిష్ జాగర్లమూడి దర్శకత్వంలో కొంత భాగం పూర్తయిన ఈ సినిమాను, జ్యోతికృష్ణ పూర్తి చేశారు. ఇదిలావుంటే.. ఇదే వీరమల్లు కథ అంటూ సోషల్ మీడియాలో ఓ లైన్ హల్‌చల్ చేస్తున్నది. ఇందులో హరిహర వీరమల్లు అనే దొంగగా పవన్‌కల్యాణ్ కనిపిస్తారట. ఉన్నోడ్ని కొట్టి లేనోడికి పెట్టే రాబిన్‌హుడ్ తరహా పాత్ర అన్నమాట. 17వ శతాబ్దం నాటి మొఘల్ సామ్రాజ్య కాలంలో ఈ కథ నడుస్తుందట.
గోల్కొండ తానీషా నుంచి మొదలైన కథ, మొఘల్ చక్రవర్తి ఔరంగజేబు దగ్గర ముగుస్తుందట. కోహినూర్ వజ్రం ఈ కథకు కీలకమని సమాచారం. మొఘల్ రాజు ఆస్థానంలో ఉన్న ఆ వజ్రాన్ని దొంగిలించేందుకు హీరో చేసే ప్రయత్నమే ఈ సినిమా కథ అట. పవన్‌కల్యాణ్ నటిస్తున్న ఈ తొలి జానపద చిత్రంలో పంచమి అనే పాత్రలో నిధి అగర్వాల్ నటిస్తుండగా, ఔరంగజేబుగా బాబీడియోల్ కనిపిస్తారట. ఇక ఏయే పాత్రలు ఎవరు పోషిస్తారనేది తెలియాలంటే ఇంకొన్ని రోజులు ఆగాల్సిందే.



# ఎహే ఊరుకోండి..

శ్రీలీల పెళ్లి చేసుకోబోతుందా..? ఎహే ఊరుకోండి.. పట్టుమతి పాతికేళ్లు కూడా లేవు.. పైగా కెరీర్‌లో కూడా టాప్ ఫామ్‌లో ఉంది.. ఇలాంటి సమయంలో పెళ్లేంటి అనుకుంటున్నారు కదా..? నిప్పు లేనిదే పొగ వస్తుందా చెప్పండి..? అప్పుడప్పుడూ సోషల్ మీడియాలో వచ్చే వార్తలే ఈ నిప్పును రాజేస్తుంటాయి. ఉన్నట్లుండి శ్రీలీల పెళ్లి గురించి సోషల్ మీడియాలో వార్తలు బాగా వైరల్ అవుతున్నాయి. కానీ ఆమె పసుపు పెట్టుకుంటున్న ఫోటోలు వైరల్ కావడంతో.. నిశ్చితార్థం జరిగిందంటూ వార్తలొచ్చాయి. పైగా ఆ మధ్య బాలీవుడ్ హీరో కార్తిక్ ఆర్యన్‌తో శ్రీలీల ప్రేమలో పడిందనే వార్తలు కూడా రావడంతో.. ఈ రెండూ బాగా లింక్ అయ్యాయి. శ్రీలీలకు అప్పుడే పెళ్లేంటి.. అందులో నిజం లేదంటూ ఆమె ఫ్యాన్స్ ఈ న్యూస్ నమ్మలేదు. ఇప్పుడు వాళ్ల నమ్మకమే నిజమైంది. అసలు విషయం ఏంటంటే.. ఆమె ఇంట్లో కొన్ని పూజలు జరిగాయి. అందులో భాగంగానే ఈ పసుపు పెట్టుకుంటున్న స్టిల్స్ బయటికొచ్చాయి. దాంతో నిశ్చితార్థం అయింది.. పెళ్లికి రెడీ అంటూ వార్తలు వచ్చేసాయి. కెరీర్‌లో చాలా బిజీగా ఉన్నారు శ్రీలీల. తెలుగులో ఉస్తాద్ భగత్ సింగ్, మాస్ జాతర, లెనిన్ సినిమాలు చేస్తున్న ఈమె.. తమిళంలో పరాశక్తిలో నటిస్తున్నారు. అలాగే హిందీలో కార్తిక్ ఆర్యన్ సినిమాతో ఎంట్రీ ఇస్తున్నారు.



# బుట్టబొమ్మ ఆఖరి ప్రయత్నం..

గురువు గారు తొందర్లో ఆఖరి రాగం పాడేసారు అంటూ కింగ్ సినిమాలో ఓ డైలాగ్ ఉంటుంది గుర్తుందా..? ఇప్పుడు పూజా హెగ్డే కూడా ఇదే చేస్తున్నారేమో అనిపిస్తుంది. కెరీర్ చివరి దశకు వచ్చేయడంతో.. ఈమె కూడా ఆఖరి రాగం పాడేస్తున్నారు. మరి ఈ డైలాగ్‌కు సరిపోయేంతగా పూజా ఏం చేస్తున్నారు..? అసలు ఆమె చేసిన పనేంటి..? ఆమె పాడిన ఆ ఆఖరి రాగమేంటి..? అసలేంటి స్టోరీ.. చెప్పడానికేం లేదు.. ఒకటే మాట.. కొన్నేళ్ళుగా తెలుగు ఇండస్ట్రీలో పూజా హెగ్డేకు బ్యాడ్ డేస్ నడుస్తున్నాయి. చెప్పుకోడానికి హిట్స్ లేవు.. చేతిలో సినిమాల్లేవు.. చేసిన సినిమాలు ఆడట్లేదు.. ప్రస్తుతం ఇదే పూజా కెరీర్. కానీ మిగిలిన చోట్ల పర్లేదు.. తమిళంలో విజయ్‌తో జన నాయగన్, రజినీకాంత్ కూలీ సినిమాల్లో నటిస్తున్నారు పూజా.. అలాగే హిందీలోనూ అడపాదడపా అవకాశాలు వస్తున్నాయి. కాంచన 4లోనూ పూజానే హీరోయిన్‌గా తీసుకున్నారు లారెన్స్. తమిళంలో బిజీగానే ఉన్నా.. తెలుగులో మాత్రం పూజాను ఎవ్వరూ పట్టించుకోవట్లేదు. ఆ మధ్య నాగ చైతన్య, విజయ్ దేవరకొండ సినిమాలు వచ్చినట్లే వచ్చి మిస్ అయ్యాయి. దాంతో డిజిటల్ వైపు అడుగులేస్తున్నారు బుట్టబొమ్మ. కాజల్, తమన్నా నుంచి సమంత, కీర్తి సురేష్ లాంటి ట్రెండింగ్ బ్యూటీస్ వరకు అంతా వెబ్ సిరీస్‌లపై ఫోకస్ చేస్తున్నారు. పూజా హెగ్డే కూడా నెట్ ఫ్లిక్స్ కోసమే ఓ వెబ్ సిరీస్ సైన్ చేసినట్లు తెలుస్తుంది. తమిళ దర్శకుడు అజయ్ జ్ఞానముత్తు ఈ సిరీస్‌ను రూపొందిస్తున్నారు. డిమోంటి కాలనీ, కోబ్రా లాంటి సినిమాలు చేసిన అజయ్.. పూజా కోసం ఓ కథ సిద్ధం చేసారు. త్వరలోనే ఈ సిరీస్ షూటింగ్‌తో బిజీ కానున్నారు ఈ బ్యూటీ. మరి పూజా హెగ్డే డిజిటల్ జర్నీ ఎలా ఉండబోతుందో చూడాలి.

# మరోసారి వేణు స్వామితో పూజలు చేయించుకున్న జూనియర్ సమంత





జూనియర్ సమంతగా పేరు తెచ్చుకున్న అషూ రెడ్డి పలు టీవీ షోలతో పాటు సోషల్ మీడియాతో మంచి పేరు ప్రఖ్యాతలు అందుకుంది. బిగ్‌బాస్ సీజన్ 3 సహా, బిగ్‌బాస్ నాన్‌స్టాప్‌లో కూడా పాల్గొని ప్రత్యేక ఫ్యాన్ ఫాలోయింగ్ పెంచుకుంది. ఈ ముద్దుగుమ్మ పలు టీవీ షోలు, సినిమాలు, వెబ్ సిరీస్‌లు చేస్తూ బిజీగా ఉంది. సోషల్ మీడియాలో ఈ అమ్మడి గ్లామర్ డోసు చాలా ఎక్కువగానే ఉంటుంది. రామ్ గోపాల్ వర్మతో కలిసి అషూ రెడ్డి చేసిన ఇంటర్వ్యూ అయితే కాక రేపింది. ఏదో ఒక విధంగా అషూ రెడ్డి అందరి దృష్టిని ఆకర్షిస్తూనే ఉంది.
అయితే ఈ బ్యూటీకి కాస్త దైవ చింతన ఉంది. పలు సందర్భాలలో గుళ్లకి వెళ్లి పూజలు చేస్తుంది. వాటికి సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియాలో షేర్ చేస్తూ ఉంటుంది. మరోవైపు గతంలో పలు సార్లు వేణు స్వామిని కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించింది . అయితే ఈసారి ప్రముఖ కామాఖ్య ఆలయంలో అషూ రెడ్డి పూజలు చేయించుకోవడం చర్చనీయాంశంగా మారింది. సెలబ్రిటీలకు జాతకాలు చెబుతోన్న వేణు స్వామి వారికి ఏమైనా దోషాలు ఉంటే పరిహారంగా పూజలు నిర్వహిస్తుంటారు. ఆయన దగ్గర టాప్ హీరోయిన్స్ కూడా పూజలు చేయించుకున్నారు. తాజాగా అస్సాంలోని ప్రముఖ కామాఖ్య ఆలయాన్ని దర్శించుకున్న అషూ రెడ్డి అక్కడ ప్రముఖ జ్యోతిష్యుడు వేణు స్వామితో కలిసి ప్రత్యేక పూజలు చేసింది. అనంతరం ఇందుకు సంబంధించిన వీడియోలు, ఫొటోలను సోషల్ మీడియాలో షేర్ చేసింది.ఇవి ఇప్పుడు వైరల్‌గా మారాయి. ఇక ఇదిలా ఉంటే అషూ రెడ్డి ఈ మధ్య తన సోషల్ మీడియాలో షాకింగ్ విషయం వెల్లడించింది. తాను బ్రెయిన్ సర్జరీ కోసం ఆసుపత్రిలో జాయిన్ అయినప్పటి నుంచి శస్త్రచికిత్స చేసేముందు, చేసిన తర్వాత తాను ఎదుర్కొన్న పరిస్థితుల గురించి చూపించింది. సర్జరీ కోసం తన హెయిర్ కూడా కాస్త షేవ్ చేయాల్సి వచ్చిందని పేర్కొంది.

Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com